పౌలిన్ పక్షవాతము
కీళ్ల నొప్పులున్నవారికి ప్రసిద్ధిజెందిన
పుత్తూరు మూలికా తైలము
2 ఔన్సులు రు 1-8-0.
ఏజెంట్లు:
1. C. V. రంగారావుగారు,
సంతపేట, నెల్లూరు
2. స్మిత్ స్టాకింగు కంపెని,
ఎస్ప్లనేడ్, మద్రాసు.

ఆంధ్రపత్రిక.

శాస్త్రోక్తముగా తయారుచేయబడి స్థాపితము 1918
గుణవంతములైన సమస్త
ఆయుర్వేద ఔషధములు
దొరకును.
కేటలాగు సంతోషదాయితము
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
వైద్యాధికారి: ఏలూరు.

316582

The Andhra Patrika, Madras. } Regd No 1118 Vol. 33 TUESDAY 24th December 1946 No. 224 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao

"వర్గీకరణ విషయమై ఫెడరల్ కోర్టు అభిప్రాయాన్ని కోరుట కాంగ్రెస్ ప్రతిష్ఠకుగాని ఆన్యాయస్థానం ప్రతిష్ఠకుగాని తగి ఉండదు"

వర్గీకరణ విషయమై గాంధిజీతో కాంగ్రెస్ వైఖరిని చర్చించడానికి నెహ్రూ ప్రభృతుల ప్రయాణం

సాధ్యమైతే లీగ్‌తో, అవసరమైతే లీగ్ లేకుండానే పరిషత్తు సాగాలని మహాత్ముని అభిప్రాయం

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, డిసెంబరు 22: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ రాజేంద్రప్రసాద్ రాష్ట్ర వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ అనుసరింపవలసిన విధానం గాంధిజీతో చర్చించే నిమిత్తం తూర్పు బెంగాల్ బయల్దేరనున్నారు. రేపటితో రాజ్యాంగపరిషత్తు సమావేశం పూర్తి అవుతుంది. కనుక రెండు మూడు రోజుల్లోనే వీరు శ్రీరాంపూర్ ప్రయాణం కావచ్చును.

ఇదివరకెన్నడూ ఎదుర్కొని ఉండనటువంటి విషమ పరిస్థితులను, క్లిష్ట సమస్యలను కాంగ్రెస్ ఈనాడు ఎదుర్కొనవలసి వచ్చింది.

పరిస్థితుల పరిస్థితి ఏమిటో, కాంగ్రెస్ కార్యవర్గం పరిష్కరింపవలసిన సమస్య ఏమిటో విచారిద్దాం.

రాజ్యాంగపరిషత్తు కార్యకలాపం వృథాప్రయాస కాకుండా ఉండాలన్నా, మే 16వ తేదీ ప్రకటన రద్దుకాకుండా ఉండాలన్నా ముస్లింలీగువారు రాజ్యాంగ పరిషత్తులో పాల్గొనేటట్లు చేయాలి. కాని గాంధిజీ ఈ అభిప్రాయంతో ఏకీభవించుతూ ఉన్నట్లు కన్పించదు. "లీగ్ వచ్చి పరిషత్తులో పాల్గొంటే సంతోషమే. కాని లీగ్ రాలేదనే కారణంగా పరిషత్తు కార్యక్రమాన్ని విరమించడానికి వీలుగాదు. సాధ్యంఅయితే లీగ్‌ను కూడగట్టుకొని, అవసరం అయితే లీగ్ లేకుండానే పరిషత్తు పని సాగించాలి." ఇది గాంధిజీ అభిప్రాయం.

ఇక ముస్లింలీగ్ అధ్యక్షుడు జిన్నాగారు కాంగ్రెసు బ్రిటిషుప్రభుత్వం డిసెంబరు 6 తేదీ ప్రకటనను అంగీకరిస్తేనే తాము పరిషత్తులో పాల్గొనడంగురించి విచారిస్తామని అంటున్నారు.

కాంగ్రెస్‌వారు ఈ ప్రకటనను అంగీకరిస్తే సిక్కులు, ఆస్థాంవారు కాంగ్రెస్‌పై తిరుగుబాటుచేసి తీరుతారు. వీరు ఏపరిస్థితులలోనూ నిర్బంధవర్గీకరణను, పెక్షన్లలో మెజారిటీవోటును అంగీకరించరు. వీరికి గాంధిజీ ఆశీర్వాదమే గాక, పూర్తినైతికబలంకూడా ఉంది.

అటు జిన్నాగారివాదానికి ఇటు సిక్కు, ఆస్థాంవాదులకూ రాజీలేదు. ఒక్కటే అంది—వేచి విషయాలను ఫెడరల్ కోర్టు తీసుకుపోవడం.

ఈ విషయాలపై ఫెడరల్ కోర్టు అభిప్రాయాన్ని కోరుదని పరిషత్తు కాంగ్రెసువర్గీ మెజారిటీ సభ్యులు అభిప్రాయపడుతూ ఉన్నారు. ఫెడరల్ కోర్టు తీర్పును బ్రిటిషు ప్రభుత్వంగాని, జిన్నాగారుగాని అంగీకరింపరు. అతీర్పు సిక్కులకు, ఆస్థాంవారికి సంతృప్తికరంగా ఉండదు. ఈ విషయాలన్నీ తెలిసి ఫెడరల్ కోర్టు అభిప్రాయాన్ని కోరకుండా డిసెంబరు 6 వ తేదీ ప్రకటనను అంగీకరించడమే ఉత్తమ మార్గం అని కాంగ్రెసు సభ్యులం పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఈ పరిస్థితులలో అంత్యనిర్ణయం చేయడానికి పూర్వం గాంధిజీ సలహా పొందడం శ్రేయస్కరం అని కాంగ్రెసు కార్యవర్గం అభిప్రాయపడింది. నెహ్రూ, పటేల్, రాజేన్‌బాబు పంట ఆజాద్ కృపలానీగార్లు కూడా పత్రేవల్లవచ్చు.

గాంధిజీ సలహా పొందినమీదట కాంగ్రెసు కార్యవర్గం అఖిలభారత కాంగ్రెసుకమిటీ అభిప్రాయాన్ని కూడా తెలుసుకొని ఆ ప్రకారం అంత్యనిర్ణయానికివస్తారని తెలుస్తున్నది.

ఈ సమావేశాలు జరిగిన విజయవాడ పత్రికా సమావేశంలో ఈ విషయాలన్నీ చర్చించినట్లు తెలుస్తున్నది.

ఏ.ఐ.సి.సి. కి గాంధిజీ హాజరవుతాడా?

కాంగ్రెస్‌పెద్దలు రమ్మని కోరబోతున్నారు

న్యూఢిల్లీ, డిసెంబరు 22: రేపు జనవరి నెలలో జరగబోతున్న అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశానికి గాంధిజీకూడా హాజరవుతాడో కాడో తెలియకుండా వున్నది. ఈ నెలఖరున నెహ్రూ, కృపలానీ మొదలైన కాంగ్రెసు నాయకులు నవఖాలీకి వెళ్లి గాంధిజీని కలుసుకోబోయినప్పుడు, ఏ.ఐ.సి.సి. కి రావలసిందని గాంధిజీని బలవంతపెడతారని తెలుస్తున్నది.

రాజ్యాంగ పరిషత్తులోని కాంగ్రెసు సభ్యులు, కాంగ్రెసువారి అండతో ఎన్నికోబడిన మిగతాసభ్యులకూడా ఈ చరిత్రాత్మకమైన ఏ.ఐ.సి.సి. సభకు హాజరుకావచ్చు. (యూ. ప్రె)

యావద్భారత జాతీయ ముస్లిం మహాసభ

ఆజాద్ అధ్యక్షత?

కరాచీ, డిశంబరు 23: ముస్లిం జాతీయత్ సంఘంవారు యావద్భారత జాతీయ ముస్లిం మహాసభను 1947 మార్చి నెలలో జరప దలిచారు. మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌గారిని అధ్యక్షత వహించవలసిందని కోరారు. ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌గారిని ఈ మహాసభకు ప్రారంభోత్సవం జరప వలసిందని కోర బోన్నారు.

డిసెంబరు 6-వ తేదీ ప్రకటనపై కాంగ్రెస్ కార్యవర్గ అభిప్రాయం

ఇండో-చైనాలో విషమస్థితి

వీట్‌నామీస్‌కు ఫ్రెంచి సైన్యాలలొంగుబాటు

హ్యానోయ్, డిసెంబరు 22: అనధికారంగా ఫ్రెంచి ప్రజలను చిత్రహింసలపాలు చేయకుండా, వీట్‌నామ్ సైనికదళాలకు లొంగిపోలమని హ్యానోయ్‌లోని ఫ్రెంచి సైనికాధికారులకు ఉత్తర్వులొచ్చినట్లు తెలుస్తోంది. ఫ్రెంచి సైన్యాలు తమ ఆయుధాలను క్రిందపెట్టి లొంగిపోవాలి అని కోరుతూ నగరంలోని ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధి వీట్‌నామ్ సైన్యాలకు తమ ఖైదీలను పంపాయి ఇండో చైనాలోని ఫ్రెంచి సేనాని జనరల్ మోర్లియల్, లొంగిపోవలసిందని తన సైన్యాలకు ఉత్తర్వులు పంపాడట.

వీట్‌నామ్ రిపబ్లిక్ ముఖ్యపట్టణమైన హానోయ్‌లో ఫ్రెంచి, వీట్‌నామ్ సైన్యాలకు మధ్య ప్రజ్వలించిన పోరాటం గురువారంనాటికి ఇండోచైనా ఉత్తరభాగం యావత్తూ వ్యాపించిందని హానోయ్ నుంచి వచ్చే వార్తలవల్ల తెలుస్తోంది.

"బ్రిటిష్ ప్రభుత్వ ఇటీవలి ప్రవర్తన లోగడ హామీలకు భిన్నంగాఉంది"

ముందు కార్యవిధానాన్ని నిర్ణయించుటకు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 22: డిసెంబరు 6 వ తేదీన బ్రిటిష్ప్రభుత్వం వెల్లడించిన ప్రకటనవల్ల ఏర్పడిన పరిస్థితుల్ల వివరిస్తూ, అమాత్య రాయబారవర్గం లోగడ ఇచ్చిన హామీలకు, బ్రిటిష్ప్రభుత్వపు వర్తన, వారి ప్రతినిధులవైఖరికీ ఉన్నవైరుధ్యాన్నీ తెలుపుతూ ఒక దీర్ఘప్రకటన చేసింది.

ఫెడరల్ కోర్టు తీర్పుకు తాము బద్ధులమై ఉండమని బ్రిటిష్ ప్రభుత్వం, ముస్లింలీగ్ ప్రతినిధులు విస్పష్టంగా ప్రకటించినందున సందేహాస్పదమైన విషయాలను ఫెడరల్ కోర్టుకు తీసుకపోవడం అనవసరమేగాక, అలా చేయడం కాంగ్రెస్ ప్రతిష్ఠకూ, అన్యాయస్థాన గౌరవమునకూ తగిఉండలేదని కార్యవర్గం ఈప్రకటనలో స్పష్టము చేసింది.

ఈ పరిస్థితులలో ఒక నిర్ణయానికివస్తే ఆ నిర్ణయ పర్యవసానం ఫలితం చాలా ప్రధానంగా ఉంటవి. గనుక పరిస్థితులను పరిశీలించి ముందు కార్యక్రమం నూచించు నిమిత్తం జనవరి మాసాంతంలో అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశపరచుటకు కార్యవర్గం నిశ్చయించినట్లు ఈ ప్రకటన తెలుపుతున్నది.

అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశం ఢిల్లీలోనే, జనవరి 5, 6 తేదీలలో జరుగునని అధికారవర్గాల్లో విచారించగా తెలుస్తున్నది.

[కార్యవర్గ ప్రకటన పూర్తిపాఠం వెనక 2 వ పేజీలో ప్రకటింపబడింది]

మద్రాసు శాసనసభ

మద్రాసు, డిసెంబరు 23: మద్రాసు శాసనసభ ఇటీవలలో నిర్ణయించిన ప్రకారం జనవరి 20 వ తేదీన జరగనున్న ఆనెలఖరు ప్రాంతాన జరుగుతుందనీ నమ్మకంగా తెలుస్తున్నది.

ఢిల్లీలో ప్రధాని ప్రకాశంగారికి కొద్దిలో ప్రాణాపాయం తప్పింది

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 22: మద్రాసు రాష్ట్ర ప్రధాని ప్రకాశంపంతులుగారికి ఇక్కడ ఈ ఉదయం కొద్దిలో ప్రాణాపాయం తప్పిపోయింది. వారి ప్రైవేటు సెక్రటరీ మైనంపాటి శ్రీనివాసరావుగారు సకాలంలో సహాయపడి పంతులుగారిని అపాయం నుంచి కాపాడ గలిగారు.

ప్రకాశంపంతులుగారు ఈ ఉదయం మామూలుగా బాహ్య విడిదిలోనికి వచ్చి, 9 గంటలకు స్నానంచేద్దామనే ఉద్దేశంతో స్నానపుగదిలోకి వెళ్లారు. సరిగా అదే సమయంలో ప్రధానిని దర్శిద్దామనే ఉద్దేశంతో, కళావెంకటరావుగారు, బాలాంత్రపు సత్యనారాయణగారూ, మా విలేఖరి వారి బసకు వెళ్లడం జరిగింది.

ప్రకాశంగారు స్నానానికి వెళ్లారనీ, ఇప్పుడే వస్తారనీ శ్రీనివాసరావుగారు చూడడానికి వెళ్లిన మాతో అన్నారు.

ప్రకాశంగారు ఎంతసేపటికీ స్నానం గదిలోనుంచి బయటికి రాలేదు. స్నానం పూర్తిఅయిందో లేదో చూద్దామని శ్రీనివాసరావుగారు ఆగదివద్దకు వెళ్లారు. స్నానపుగదిలో ఎందుచేతనో మూలుగుతున్నట్లుగా శ్రీనివాసరావుగారికి వినిపించింది. గది తలుపుకు లోపలికి పెట్టిమీటారు. అదృష్టవశాత్తూ తలుపు లోపల గడియవేయలేదు. లోపలికి వెళ్లిచూసేసరికి ప్రకాశంగారు నీళ్లుకారుతున్న బాయిలర్‌కూ, స్నానపుతొట్టికీ మధ్య బోర్లా పడివున్నారు. ప్రకాశంగారు ఆవిధంగా పడివుండడం చూసేసరికి శ్రీనివాసరావుగారికి అమిత ఖంగారుపుట్టి పెద్దగా కేకలువేశారు. ఇంతలో జమాన్ నాయర్ కూడా అక్కడికి పరుగెత్తుకొని వెళ్లాడు. శ్రీనివాసరావుగారు, నాయరుకలసి ప్రకాశంగారిని పక్కమీదికి పట్టుకొచ్చి పడుకోబెట్టారు. కళావెంకటరావుగారు వెంటనే డాక్టర్‌ను పిలిపించి, తగినచికిత్సచేయించారు.

ప్రధాని కొంతసేపు స్పృహతప్పి, ఆలాగే మూలుగుతూ పడుకున్నారు. డాక్టరు కొన్ని ఇంజక్షన్లు ఇచ్చాడు.

స్నానపుగదిలో నీళ్లబాయిలర్‌లో వేసిన బొగ్గులవల్ల 'కోల్-గ్యాస్' ఏర్పడి దనీ, ప్రకాశంగారు ఆ గ్యాస్ పీల్చడంవల్ల ఊక్కిరి బిక్కిరై ఊపిరిసలిపి వుండదనీ డాక్టర్ చివరకు తేల్చాడు. అదృష్టవశాత్తూ ఆబాయిలర్‌లో అప్పుడు ఆట్టేబొగ్గులేదు.

ఊపిరిసలపక పోవడం తప్ప, ప్రధానికి ఏవిధమైన ఇతరగాయాలు సంభవించలేదు. పదేపది నిమిషాలలో వారికి బాగా స్పృహవచ్చింది. ఇప్పుడు పునరారోగ్యాన్ని పొందుతున్నారు. ఇక అపాయమేదీ లేదని డాక్టర్ నమ్మకంగా చెబుతున్నాడు. మా విలేఖరి ప్రశ్నించగా "ఇప్పుడేమీ లేదు; హాయిగానేవుంది," అని ప్రకాశంగారు అన్నారు.

ప్రకాశంగారికి అపాయం సంభవించిందనే వార్తవినగానే డాక్టర్ ఇట్టా, సీ

(3 వ పేజి చూడుడు)

"హైదరాబాదు సంస్కరణలు అసలు సంస్కరణలే కాదు"

వాటిని రద్దుచేసివేయమని సర్ మీర్జాకు గాంధిజీ సూచన



ఇస్మాయెలుకు గాంధిమహాత్ముని లేఖ

1946 సం॥ ఆగస్టు 11 తేదీన గాంధి మహాత్ముడు సేవాగ్రాం నుండి సర్ మీర్జా ఇస్మాయెలుగారికి ఈ క్రింది లేఖ వ్రాసిరి:-

హైదరాబాదు ప్రతినిధులగు శ్రీ కాశీనాథ వైద్య, స్వామి రామానంద తీర్థగారలు నన్ను చూచి మీరుసంస్థానములో ప్రవేశపెట్ట దలచుచున్న నామమాత్ర సంస్కరణల విషయమై చర్చించిరి. పత్రికలలో ప్రకటితమగు చుండిన సమాచారమున నేను వాటిని కొంతవరకు పరిశీలించి యుంటిని. ఈ సంస్కరణలు కేవలము నామమాత్రమైనవిగా కన్పట్టుచున్నవి.

నాకు జాడ అవి వెనకడుగు వేయుచున్నట్లు కన్పించుచున్నవి గాని ముందడుగు వేయుచున్నట్లు కనిపించుట లేదు. వానిని మీరు మార్పుట దుర్ఘటమే మో. కాని వానిని మీరు సంపూర్ణముగా యేల రద్దుచేయకూడదో తెలియదు. ఈకాలములో ఏ సంస్థానమైనను కనీసము చేయవలసినదేమనగా పండిత నెహ్రూగారు అధ్యక్షుడుగా నున్న సంస్థాన ప్రజా సభ ప్రతిపత్తిని, పలుకబడినీ అంగీకరింపవలెను. ప్రజోపయోగమగు యే కార్యమునైనను అమలు చేయుటకు పూర్వము సదరు సంస్థాన ప్రజాసభ ఆమోదము పొందవలెను. ఇట్లు చేసిన యెడల ఆపని సరళముగా నెరవేరును.

హైదరాబాదు సంస్థానమునందలి కొన్ని గ్రామములలో హరీజనుల అత్యాచారముల విషయమై శ్రీమతి పద్మరాజనాయుడు ప్రచురించిన కరపత్రమును రాజకుమారి యిడివరకే మీ దృష్టికి తీసికొని వచ్చియున్నది. ఈ రెండు విషయములను మీరు శీఘ్రదపరుపవలెనని కోరుచున్నాను. క్రొత్త ఉద్యోగమును మీరిప్పుడే స్వీకరించిన సమయమున మిమ్ము యిబ్బంది పెట్టుచున్నందుకు చింతిల్లుచున్నాను.

మీర్జాయిస్మాయిల్ సమాధానం

ఈలేఖకు సర్ మీర్జా ఇస్మాయేల్ గారు ఆగస్టు 21 తే ఈక్రింది సమాధానమొసంగిరి:

మీలేఖకు అత్యంతము కృతజ్ఞుడను. నేను యిప్పుడే అధికారము స్వీకరించిన విషయము మీకు తెలిసియే యున్నది. హైదరాబాదు సంస్థాన మెదుర్కొనుచున్న అనేక సమస్యలను నేను శ్రద్ధగా పరిశీలించుచున్నాను. వీనిలో సంస్కరణలకు సంబంధించిన సమస్య యొకటి. ఈసంస్కరణలు అనేక విషయములలో

(3 వ పేజి చూడుడు)

జిన్నాప్రకటనపై కార్యవర్గ చర్చలు

(ఆంధ్రపత్రిక' ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 22: కాంగ్రెస్ కార్యవర్గం నిన్న సాయంత్రం, ఈ ఉదయంకూడా సమావేశమై దాదాపు ఆరు గంటలసేపు సమాలోచనలు జరిపింది. కరాచీనగరం చేరినతర్వాత జిన్నాగారు చేసిన ప్రకటనమురించి కాంగ్రెస్ పెద్దలు జాగ్రత్తగా చర్చించారు. సర్దార్ వల్లభాయిపటేల్‌గారికి ఇంకా స్వస్థత చిక్కలేదు. కాబట్టి, కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు వారిఇంటనే సమావేశమైనారు.

బ్రిటిషు జేయెనట సమోయం వున్నదిసుమా అని ఆదిరించీ, బెదిరించీ, ఒత్తిడి చేసే పాకిస్థాన్‌ను సాధించవలెనన్నదే జిన్నా ప్రకటన అంతరార్థమని కాంగ్రెస్ ప్రముఖులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర నిర్బంధ వర్గీకరణ ఏమాత్రం పనికిరాదని కాంగ్రెస్ స్పష్టంగా నిర్ణయించుకునేవున్నది. ప్రత్యేకించి కాంగ్రెసు మహాసభగానీ, లేక అఖిలభారత కాంగ్రెసుకమిటీ సమావేశాన్నిగాని జరిపి తేనేగాని కాంగ్రెసు పెద్దలు ఇక తమ వైఖరిని మార్చుకోడానికి వీల్లేదు.

రాష్ట్రవర్గీకరణ విషయంలో గాంధీజీ అభిప్రాయం, అస్సాం, సరిహద్దు రాష్ట్రీయుల అభిప్రాయాలు అందరికీ స్పష్టంగా తెలిసేవున్నవి కాబట్టి, ఇకముందు ఏ.ఐ.సి.సి. ఆదేశ, ఏవిధంగావుంటే, కాంగ్రెసు కార్యవర్గం, రాజ్యాంగ పరిషత్తులో కాంగ్రెసుసభ్యులు అనిసంగా నడుచుటలో వలసి వుంటుంది. ఈనెలాఖరున కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం కొచిన్లా (తూర్పు బెంగాలులో) జరుగుతుంది.

టెండరు

అనకాపల్లి డిపోలలోను ఇక్కడ లేపన్నలోను, పనిచేయుటకై సాదా కూలీలను సప్లయి చేయుటకు క్రిందటి మెంటు, అర్హులైన శేమను, కొలమంది కూలీ ముఠాలను కంట్రోలు చేయుటలోను ప్రత్యేక అనుభవముండి, అప్రూవు కొబడిన, నమ్మకమగు కంట్రాక్టరులనుండి టెండర్లు కోరుచున్నది.

2. డిపున్న డిపార్టుమెంటు వారు అప్రూవు చేయుచు బ్యాంకు బిళ్ళగెన్నవ్వ ద్వారాగాని, తపతర సాక్ష్యాధారము ద్వారాగాని, టెండరుదారులు ఒక లక్ష రూపాయల మంచు ఆర్థికస్థితి కలిగియున్నట్లు నిరూపించవలెను.

3. ప్రతిరోజు సప్లయి చేయవలసిన సాదాకూలీలసంఖ్య సుమారు 1947 ఫిబ్రవరి 1 వ తేదీ ప్రారంభించి నిమ్నప్రమాణము 3,500 మంది 1-2 47, 15-2-47, 1-3-47, తేదీలలో పార్టీలుగా 1,000 మందిని, 25-3-47 నాడు 500 మందిని సప్లయి చేయవలెను.

4. ఈ కంట్రాక్టు కాలపరిమితి మొట్ట మొదట ఆరు నెలలవర ఉండును.

5. కంట్రాక్టు మరతులు కాపీలు, టెండరు ఫారములు, ఈ కంట్రాక్టుకు సంబంధించిన జీ యితర భోగట్టాసైనను, ఆఫీసు రోజులలో ఆఫీసు వేళలందు యెప్పుడైనను, ఆవడి సబ్ యేరియా A. A. & Q. M. G., H Q ఆఫీసుకద్ద తెలియుచును.

6 టెండరు ఫారములకు 4-1-47 లోగా దరఖాస్తు పెట్టుకొనవలెను. ధరావతు క్రింద రు 100/-అన్నా టెండరు డాక్యుమెంట్ల క్రింద రు 5/- అన్నా చెల్లించిన మీదట, ఆర్థికస్థితి, ఇతరయోగ్యతలు తృప్తికరముగా వున్నవని కనుగొనబడిన అప్రూవ్డు కంట్రాక్టరులకు, టెండరు ఫారములు అవసరమైన యితర డాక్యుమెంట్లు 15-1-47 వరకు యివ్వబడును. గెలుపొందని టెండరుదారులందరికి ధరావతు మొత్తము వాపసు చేయబడును.

7. గెలుపొందిన టెండరుదారు, డిఫెన్సు డిపార్టుమెంటు వారికద్ద రు 6,000 లు సెక్యూరిటి డిపాజిటు కట్టకలెను. ఈ సొమ్ము మద్రాసు రిజర్వుబ్యాంకు ఆఫ్ యిండియాలో నగదుగానైనా, డిఫెన్సు డిపార్టుమెంటు పేర యెండార్సు చేయబడిన నేవల్ సేవింగ్సు సర్టిఫికెట్లు లేదా గవర్నమెంటు బుణపత్రముల ద్వారాగాని చెల్లించవలెను.

8. టెండర్లు అవడి సబ్ యేరియా A. A. & Q. M. G. H. Q. వారిచే 25-1-47 తేదీ సా॥ 2 గంటలకు తీసికొనబడును.

9. టెండర్లు అంగీకరించు ఆఫీసరుకు, తక్కువ టెండరునుగాని మరియే టెండరునుగాని అంగీకరించవలసిన బాధ్యత లేదు.

10 ధరావతుసొమ్ము వసూలుకొనబడకుండుటకుగాను ఈ నోటీసులో తెలిపబడిన ప్రతి అంశమునకు అనుగుణ్యముగా వుండునట్లు ప్రతి టెండరుదారు సక్రమమైన టెండరును దాఖలు చేయుటకు జాగ్రత్త వహించవలెను Lt. Col,

A. A. & Q. M. G.

ఏలం నోటీసు

దిగువ ఆస్పత్రులకు 1-4-47 తేది మొదలు 31-3-48 తేదీవరకు ఆహార పదార్థములు, యితర ఆస్పత్రి సామానులు సప్లయిచేయుటకు పబ్లిక్ టెండర్ల ఆస్పత్రుల విషయములో మద్రాసు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్‌లోను బయటిపూర్తలలో రెండు హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్సులోను, 22-1-1947 తేది బుధవారము ఉదయము 11 గంటలకు బహిరంగ వేలము జరుగును. మిగతా వివరములు ఆ యా ఆస్పత్రుల సూపరింటెండెంట్లద్ద తెలిసికొనవచ్చును.

1. గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, మద్రాసు.
2. గవర్నమెంటు స్టాన్లీ హాస్పిటల్, మద్రాసు.
3. గవర్నమెంటు ఆఫ్ తాల్‌మిక్ హాస్పిటల్, మద్రాసు.
4. స్త్రీలు, పిల్లల గవర్నమెంటు హాస్పిటల్ మద్రాసు.
5. గవర్నమెంటు మెంటల్ హాస్పిటల్, మద్రాసు.
6. కింగ్ జార్జి హాస్పిటల్, విశాఖపట్టణము
7. రాజా మీనన్‌దాస్ హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్, తంజావూరు.

వేలం ప్రకటన

ఆయిల్ యింజను గలిగి రోజు 1-కి 400 బస్తాలు బరకు చేయు మా తాలూకు రైసు మిల్లును 1-1-1947 తేది లగాయతు 30-11-1949 తేదివరకు కవుళకు యిచ్చుటకు 23-12-1946 తేది సాయంకాలము 5 గంటలకు బహిరంగ వేలం పాటపాడబడును. మిగతా వివరములు నాదద్దకు వచ్చి తెలుసుకొనవలయును.

నమ్మిన నారాయణమూర్తి,
మేనేజరు, శ్రీ రాధాకృష్ణ రైసు మిల్ కంపెనీ, బెజవాడ.

గుంటూరు పంచాంగము

వ్యయ నం॥ పౌష శు॥ ప్రథమ
1946 నం॥ డిశం 24 మంగళవారం

మం॥ ప్రథమ రా 9-13 పూ॥ సా 4.0 వర్జ్యం సా 4-11 ల 5-59 కు.

శు॥ ద్వితియ డిశం 25 బుధవారం

బు॥ ద్వితీయ రా 11-40 పూ॥ ఉ 8:2 వర్జ్యం సా 5-17 ల 7-5 కు

ఆంధ్రపత్రిక

వ్యయ నం॥ పౌష శు॥ ప్రథమ
మంగళవారము

కార్యవర్గ ప్రకటన

కాంగ్రెసు కార్యవర్గము ప్రకటించిన దీర్ఘప్రకటన సర్వ విధముల సమర్థనియమైన దనుటకు సందేహములేదు. బ్రిటిషు ప్రభుత్వము డిశంబరు 6వ తేదీ ప్రకటన, ఆపిమ్మట, లార్డు లారెన్సుప్రభువు పార్లమెంటునందు ఇచ్చిన ఉపన్యాసము కలిగించిన నూతన పరిస్థితులకు తగిన సమాధానముగ నున్నది.

కాంగ్రెసు కార్యవర్గము స్పష్టీకరించినట్లుగ డిశంబరు ప్రకటన 16 మే పథకమునకు, ఇది పరకు లేని, అంశమును కలిపినది. తమ పూర్వ ప్రకటనలకు విరుద్ధముగ నున్నది. 16 మే పథకములోని 15, 19 పేరాలు ఉద్దేశములు పరస్పర విరుద్ధముగనున్నవనియు, బలవంత వర్గీకరణ, రాష్ట్రీయ స్వాతంత్ర్య సిద్ధాంతమునకు భిన్నమని కాంగ్రెసు ప్రథమమునుండి చెప్పుచూవచ్చినది. ఈఅంశమును తమ మే24వ తేదీ తీర్మానము ద్వారా అమాత్య త్రయదృష్టికి తేగా, "15 పేరాను, కాంగ్రెసు తీసిన అర్థము—అనగా, ఒక సెక్షనులో చేర్చబడిన రాష్ట్రములు, ఆసెక్షనులో ఉండుటా, ఉండకపోవుటా అని మొదటనే నిర్ణయింపకలుగుట—రాయబార వర్గ ఉద్దేశములననుసరించి, లేదు. రాష్ట్రములను వర్గీకరించుటకుగల కారణములు, బాగా తెలిసినవి. ఇది పథక ముఖ్యలక్షణము. దానిని పరస్పర అంగీకారముతో మార్చుకొనవచ్చును" అని తెలిపిరి. కాంగ్రెసు వ్యాఖ్యానము అమాత్యత్రయ "ఉద్దేశములననుసరించి లేదనిశే" గాని, అది తప్పనిగాని, ఆ వ్యాఖ్యానము సాధ్యముకాదని గాని చెప్పలేకపోయిరి. "రాష్ట్రములు, వర్గములుగా ఏర్పడుటకు స్వాతంత్ర్యమును కలిగి యుండవలెను." అని భారతరాజ్యాంగ ప్రాథమిక స్వరూపమును సూచించుచున్న 15 వ పేరా తెలుపుచున్నది. అలా వర్గములుగా ఏర్పడుటకు 19 వ పేరా సూచించుచున్న సెక్షనులు అవకాశమును కల్పించుచున్నది. అంతేకాని, సెక్షనులు, వర్గములు కావు. తాము ఏర్పరచిన సెక్షనులలోని రాష్ట్రములు, వర్గముగా ఏర్పడవలెనని అమాత్యత్రయ ఉద్దేశమై యుండవచ్చును. అందువల్ల సెక్షనులుగా సమావేశము కావలెనని ఉద్దేశించి యుండవచ్చును. కాని, అసమావేశములోనే, ఆయారాష్ట్రి ఇష్టాయిష్టములతో సంబంధములేక, సమష్టి, రాజ్యాంగమును నిర్మించవలెననుట, "రాష్ట్రములు వర్గములుగా, ఏర్పడుటకు స్వాతంత్ర్యము కలిగియుండవలెను," అన్న సూత్రమునకు విరుద్ధముగనున్నది. అదే కాంగ్రెసు వాదము. సెక్షనులుగా సమావేశమైనప్పటికీ దాని ప్రకారము వర్గీకరణ అగుటా కాకపోవుటా అనునది నిర్ణయించుహక్కు, సమావేశములో పాల్గొనుచున్న ప్రతి రాష్ట్రమునకు ప్రత్యేకముగా ఉండవలెను. ఆవిశ్వాసముతోనే కాంగ్రెసు సెక్షనుసమావేశములందు పాల్గొనసంగీకరించినది. ఆహక్కు 15 పేరా ఇచ్చుచున్నదని నమ్మిరి. రాజప్రతినిధి ఆవాదము నంగీకరించినట్లు నిరూపించుటకు ఆయన జూన్ 15 న అప్పటి కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అజాద్‌కు వ్రాసిన లేఖలోని భాగములను కాంగ్రెసు కార్యవర్గము తమ ప్రకటనలో ఇపుడుదుల్లేఖించినది. కాని ఇపుడు, బ్రిటిషుప్రభుత్వ వైఖరి అందుకు పూర్తిగ భిన్నముగనున్నది. అపుడు వర్గీకరణ అనునది ఆలోచించి నిర్ణయించుటకు అనిన సెక్షనుసమావేశము, ఇపుడు వర్గీకరణమనే, బ్రిటిషు ప్రభుత్వము చెప్పుచున్నది. సెక్షను వర్గీకరణక్రింద మార్చబడినది. కాంగ్రెసు కార్యవర్గము ప్రకటించినట్లు, 6 డిసెంబరు ప్రకటన ఒక కార్యవిధానమును ఒక ప్రాథమిక సూత్రముక్రింద మార్చివేసి, ఒక రాష్ట్రమును దాని ఇష్టాయిష్టములతో పనిలేక, బలవంతముగ మరొకరాష్ట్రముతో చేర్చ నిశ్చయించినది. బహుశః తమ మే 25 ప్రకటనలో "వర్గీకరణ పథక ప్రధాన లక్షణమని" చెప్పుటవల్ల దానిని సాధించుటకు సెక్షనులను వర్గములుగా చేయవలెనని అర్థము చెప్పకొనెదరని ఆశించిరేమో?

ఈ సందర్భమున కాంగ్రెసు 15, 19 పేరాలను సమన్వయపరచుటకు ఫెడరలుకోర్టు నిర్ణయమునకు కట్టుబడ హామీనిచ్చినది. రాజప్రతినిధి కూడ దాని కంగీకరించెను. తమ అభిప్రాయ మిదియని తెలుపుచూ కూడ పరిమత్తు ఫెడరలుకోర్టు అభిప్రాయము మను అర్థించవచ్చునని బ్రిటిషుప్రభుత్వ డిశంబరు 6 ప్రకటన సూచించినది. కాని అప్పటికి కొద్దిరోజుల తరువాతనే ఫెడరలుకోర్టు నిర్ణయమును అంగీకరించమని లారెన్సు ప్రభు వెల్లడించెను.

కాబట్టి బ్రిటిషు ప్రభుత్వ వైఖరివల్ల పరిస్థితులు నూతనమగుటేగాక క్లిష్టము, ప్రమాదము అయ్యే సూచనలు ఏర్పడినవి. అందువల్ల కాంగ్రెసు కార్యవర్గము త్వరపడి, ఎట్టి నిర్ణయమును చేయదలచలేదు. నిర్ణయించవలసిన సమస్య అసాధారణమైన దగుటవల్ల, దాని నిర్ణయము కు అ. భా. కాం. సంఘమును సమావేశపరచ దలచినది. అంతేకాక, ఒకవేళముస్లిము లీగు, తన వైఖరిని మార్చుకొని, పరిమత్తునువచ్చి రాజ్యాంగనిర్మాణ కార్యక్రమమందు పాల్గొనునను ఆశతో ప్రాముఖ్యమైన సమస్య లచర్చకు ముందు సమావేశమునకు వాయిదా వేయునట్లు కాంగ్రెసు సభ్యులందరికి తాఖీదు నిచ్చిరి. ఇది జిన్నాగారికి మరొక స్నేహపూర్వకమైన సూచన దానిని వారు అందుకొందురో తిరస్కరించెదరో చూడవలసి యున్నది.

కాంగ్రెసు బ్రిటిషు ప్రభుత్వ డిశంబరు 6 న తేదీ ప్రకటన అంగీకరించిన, లీగు కాన్సిలును సమావేశపరచెదనని, మాత్రమే తెలిపెను గాని, తమ పూర్వనిర్ణయమును మార్చుకొందునని జిన్నాగారు చెప్పలేదు. బ్రిటిషుప్రకటన అర్థమును అంగీకరించిన, ఒక రాష్ట్రము మరొకరాష్ట్రమునకు రాజ్యాంగమును నిర్మించుటేగాక, వర్గీకరణను శాశ్వతమగునట్టి ప్రమాదపరిస్థితిని లేచ్చునట్లుకూడ రాజ్యాంగమును తయారు చేయు అవకాశమున్నది. కాంగ్రెసు కనుక ఇపుడు బ్రిటిషు వ్యాఖ్యానమును అంగీకరించిన ఆ తరువాత దానికి రాజ్యాంగమున ఎల్లప్పుడు స్థిరత్వ ముండవలెనని, జిన్నాగారు పట్టువట్టవచ్చును. వరిషత్తులో "భారత ప్రజాప్రతినిధు లనేకులు పాల్గొననప్పుడు" ఆనభ తయారు చేసిన "రాజ్యాంగమును అయిష్టత తెలిపిన ప్రదేశములకు వర్తింపచేయజాలము." అని బ్రిటిషు ప్రభుత్వప్రకటన తెలిపినది. కాంగ్రెసు కూడ పథకమును సంపూర్ణముగనే ఆమోదించినదే గాని, విభాగములుగా, ఆమోదించలేదు. అనగా, పథకములోని, 15 వ పేరాలో వివరించబడిన బ్రిటిషు ఇండియా సంస్థానములతో కూడిన అవిభాజ్యమైన భారత యూనియన్ ఏర్పడుటకు, రాష్ట్రములు వర్గములుగా ఏర్పడుటకు స్వాతంత్ర్యము డుటకు, రాజ్యాంగమును తయారు చేయుటకే అమాత్యపథకము నామోదించినది. సంపూర్ణముగా ఆమోదించిన నమట కిదే అర్థము. కాబట్టి బ్రిటిషు ప్రభుత్వము దీనిని గమనించును గాక.

అమాత్యపథక ప్రాతిపదికనే ముస్లింలీగ్‌వారు తిరస్కరించారు

ప్రస్తుత పరిస్థితులను సమీక్షిస్తూ కాంగ్రెస్ కార్యవర్గం ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 22: బ్రిటిషు ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ చేసిన ప్రకటనను పరిశీలించి, కాంగ్రెసు కార్యవర్గం ఒక దీర్ఘప్రకటన చేసింది. అది తీర్మానం కాదు కేవలం పూర్వాపరాలను వివరిస్తూ డిసెంబరు 6 వ తేదీ ప్రకటనవల్ల ఏర్పడిన విషమపరిస్థితి వివరించే ఒక ప్రకటన మాత్రమే. ఇదే ప్రకటనపై అఖిలభారత కాంగ్రెసు కమిటీ జనవరి 5 వ తేదీ ఇక్కడ సమావేశమైనప్పుడు చర్చచేసి తన అభిప్రాయాన్ని ప్రకటిస్తుంది. సభ్యులు ఈ ప్రకటనకే కొన్ని సవరణలు ప్రతిపాదించి కాంగ్రెసు అనుసరింపవలసిన విధానాన్ని సూచింపవచ్చును.

కాంగ్రెసు కార్యవర్గం నేటిసాయంత్రం విడుదల చేసిన ప్రకటన పూర్తి పాఠాన్ని ఇచట ప్రచురిస్తున్నాం. ప్రకటన సంగ్రహం మొదటి పేజీలో ప్రకటింపబడినది.

కార్యవర్గ ప్రకటన పూర్తిపాఠం

బ్రిటిషు ప్రభుత్వంవారు డిసెంబరు 6 వ తేదీన వెల్లడించిన ప్రకటనను, త్రాపి, పార్లమెంటులో బ్రిటిషు ప్రభుత్వప్రభృతులు చేసిన ప్రకటనలను కాంగ్రెసు కార్యవర్గం అత్యంతశ్రద్ధతో పరిశీలించింది. ఈ ప్రకటనలు కేవలము వ్యాఖ్యానార్థం, విశదీకరణ నిమిత్తం జరిగినవే అయినా, అవి ఏ బ్రిటిషు ప్రభుత్వ ప్రకటన నాధారముగ రాజ్యాంగపరిషత్తు ఏర్పడినదో ఆ 1946 మే 16 వ తేదీ ప్రకటనకు ఇవి అనుబంధాలుగానూ వ్యాఖ్యానముగానూ ఉన్నవి.

రాజ్యాంగానికి ప్రాతిపదిక సూత్రాలని 1946 మే 16 వ తేదీ ప్రకటన ఈ విధంగా నిర్ధారణ చేసింది.

(1) ప్రస్తుతం బ్రిటిషువారిపాలనలో ఉన్న భారతదేశమూ సంస్థానాలూ చేరి ఒక భారతీయ సమితి ఉండవలెను.

(2) సమితికి సంక్రమింపని వ్యవహారములుగాక ఇతరములు, విశేషాధికారములు రాష్ట్రపరమై యుండవలెను.

(3) వర్గములుగ ఏర్పడుటకు రాష్ట్రములకు సంపూర్ణస్వాతంత్ర్యం ఉండవలెను.

నియమితమైన సమితి అధికార వ్యవహారములు పోను, మిగతావ్యవహారాలన్నింటికి సంబంధించి రాష్ట్రములు స్వతంత్రమగు స్వపరిపాలితములై యుండవలెనని ఇందువల్ల స్పష్టమగుచున్నది.

ఆ ప్రకటన 19 వ పేరాలో ఇతర అంశములతో బాటు సెక్షను సమావేశమగుటకు పద్ధతి, వర్గములు ఏర్పడుటలేదా ఆనే విషయమై నిర్ణయించుటకు విధానము, ఆయారాష్ట్రములు చేర్చబడిన వర్గములకుండి పైకొనుటకు మార్గములు మొదలైన అంశముల వివరింపబడి ఉన్నవి.

కాంగ్రెసు కార్యవర్గం 1946 మే 24 వ తేదీన ప్రాతిపదిక సూత్రాలకు కార్యక్రమపద్ధతికి గల అసంబద్ధాన్ని తీర్మానపూర్వకంగా ప్రకటించింది. రాష్ట్రీస్వపరిపాలన స్వాతంత్ర్యత్రిముఖులకు సంబంధించిన ప్రాథమిక సూత్రాలకు భిన్నముగానూ, హద్దులుమీరినట్లుగానూ కార్యపద్ధతియందున్న అంశములలో నిర్బంధము ప్రవేశింప పెట్టబడినదని కార్యవర్గం ఆ తీర్మానంలో సూచించింది. ఇందుకు సమాధానంగా బ్రిటిషు మంత్రివర్గ రాయబారంవారు 1946 మే 25 వ తేదీన ఒక ప్రకటనచేశారు. బ్రిటిషు అమాత్య ప్రకటన కొన్ని రాష్ట్రములు కొన్ని సెక్షనలలో చేర్చేంది. ఆరంభదశలోనే ఏరాష్ట్రమైనా అమాత్య ప్రకటన ఫలితంగా ఒక సెక్షనులో చేరుకుండలే, ఆ సెక్షనునుండి బయటికిరాదానికి 15 వ పేరా అవకాశ మిస్తున్నదని కాంగ్రెసు కార్యవర్గం చేసిన వ్యాఖ్యానం తమ సంకల్పములకు అనుకూలముగ లేదని అమాత్య రాయబారవర్గం ఆ మే 25 వ తేదీ ప్రకటనలో తెలియచేసి ఉన్నది. రాష్ట్రముల నీవిధంగా వర్గాలుగా ఏర్పాటుచేయడానికి ఒక కాలపరిమితి నిడదలచేనని, అసలు పథకములోని ముఖ్యాంశములలో ఇది ఒకటని, ఈ యంతపక్షముల సమ్మతిమీద పనిచేయనిది మార్చడానికి వీలుండుటం దనీ మంత్రివర్గ రాయబారం ఆ ప్రకటనలోనే తెలిపియున్నారు. అసలు విషయం కేవలం కార్యవిధానానికి మాత్రం సంబంధించిందే గాదు. రాష్ట్రస్వాతంత్ర్య, స్వపరిపాలనకు సంబంధించిన ప్రధాన సిద్ధాంతం. ఒక రాష్ట్రమునకుగాని, ఒక ప్రాంతమునకుగాని, సమ్మతిలేకపోయినా వాటిని నిర్బంధించడం సబబా, కాదా అనే సూత్రానికి సంబంధించింది.

కాంగ్రెసు తరువాత తన అభ్యంతరాన్ని విశదీకరించింది. రాష్ట్రాలు సెక్షనలలో చేరడమూ, చేరకపోవడమూ అన్నది ప్రధానం కాదు. రాష్ట్రాలు సెక్షనలలో చేరడానికి కాంగ్రెసుకు అభ్యంతరం లేదు. కాంగ్రెసు అభ్యంతరం అల్లా నిర్బంధవర్గీకరణకే, ఈ నిర్బంధ వర్గీకరణవల్ల ఒక ప్రమాదం ఉంది. ఒక పెద్ద రాష్ట్రం మరొకరాష్ట్రానికి, ఈ రాష్ట్రం అభీష్టానికి పూర్తిగా భిన్నమైనట్టి రాజ్యాంగాన్ని తయారు చేయవలసి జరుగుతుంది ఇందువల్ల. ఇలా జరగడంవల్ల ఎన్నికనిబంధనలు, నోటుహక్కులు, నియోజకవర్గాలు కాపరిషత్ నిర్మాణం, అంతా ఆ రాష్ట్ర అభీష్టానికి విరుద్ధంగా జరగడమే గాక ఉత్తరోత్తర ఈ రాష్ట్రం కొనాలన్నా వర్గంలోనుండి విడిపోవడానికి వీలుగాని పరిస్థితి కూడా ఏర్పడవచ్చును. బ్రిటిషు మంత్రివర్గ రాయబారులు ఇలా జరగాలని ఉద్దేశించి ఉండరనీ, అసలు పథకసూత్రాలకూ, విధానానికీ విరోధంగా ఉండే ఈ పద్ధతి మంత్రివర్గ రాయబార సభ్యుల సంకల్పమై ఉండదనీ కాంగ్రెస్ అప్పట్లో భావించేసి ఉన్నది.

రాజ్యాంగ నిర్మాణంలో ఏరాష్ట్రమైనా ఏభాగమైనా నిర్బంధం ప్రయోగించడం జరుగకూడదనీ స్వతంత్ర భారతి రాజ్యాంగం అన్నిరాష్ట్రాల అన్ని పక్షాల సహకార పద్ధతులతో తయారు కావాలనీ కాంగ్రెసు మొదటనుంచీ చెప్తూనే వచ్చింది.

1946 జూన్ 15 వ తేదీన లండన్ లో పేథిక్ లారెన్స్ కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అజాద్‌కు వ్రాసిన లేఖలో ఈవిధంగా చెప్పారు. వర్గీకరణ సూత్రానికి మీ అభ్యంతరాలను చేయమని బ్రిటిష్ మంత్రివర్గ రాయబారులన్నా గమనించే ఉన్నాం. మే 16 వ తేదీ ప్రకటన రాష్ట్రవర్గీకరణను నిర్బంధం చేయడంలేదని తెలియజేస్తున్నాం. సెక్షనలలోచేరిన ఆ రాష్ట్ర ప్రజాప్రతినిధులే ఆరాష్ట్రమునకు సంబంధించిన నిర్ణయింపవచ్చునని అమాత్య ప్రకటన అంటుంది. తమ రాష్ట్రములు వర్గములుగా ఏర్పడవనా, ఏర్పడకపోవడమా అనే విషయాన్ని తేల్చకోవడానికి వీలుపనట్లు కొన్ని రాష్ట్రాల సభ్యులు కొన్ని సెక్షనలలో సమావేశ మవ్వాలని మాత్రమే మే 16 వ తేదీ ప్రకటనలో ఏర్పాటు చేయబడింది.

రాష్ట్రవర్గీకరణ నిర్బంధం కాదనీ, సెక్షన్ల విషయంలో ఒక కార్యవిధానం సూత్రం నిర్ణయించి దాని ప్రకారం జరిపిస్తూ వచ్చారు. ఈ కార్యవిధానం విస్పష్టంగా అసందిగ్ధంగా లేదు. ఆనేక అర్థాలు చెప్పడానికి అవకాశం ఉంది. ఏమైనా ఒక కార్యవిధానం ఒక ప్రధాన సూత్రాన్ని త్రోసి రాజనేయలేదు. ఆ ప్రధాన సూత్రానికి అపచారంచేయని అన్యయమే జరిగియనదని మేము తెలియచేశాం. కాని ఈ పథకం అమలుజరుపుటలో అందరి సహకారం లభించుటకు వీలుగనట్లుగా కాంగ్రెస్ సెక్షన్లలో పాల్గొంటుందనీ, అన్యథా విషయంలో కాంగ్రెస్ అర్థాన్ని అంగీకరింపకపోతే ఫెడరల్ కోర్టు తీర్పుకు గట్టుబడిఉంటుందనీ మేము స్పష్టంగా ప్రకటించాం.

వర్గీకరణకు సంబంధించిన ప్రతిపాదన ప్రధానంగా అస్సాం, సరిహద్దు రాష్ట్రాలకూ, పంజాబ్‌లోని సిక్కులకూ ప్రమాదకరంగా పరిణమించును విషయం విశదీకరించే. అందరికీ తెలిసినదే వారి ప్రతినిధులు ఈ ప్రతిపాదన యొడ తమ తీవ్ర అసమ్మతిని, ఇందుకు తమ ఆక్షేపణను అసందిగ్ధంగా ప్రకటించివున్నారు. సిక్కుల ఆందోళనను, కలవరపాటును తెలియచేస్తూ కొన్ని విషయాలు విశదీకరించవలసిందిగా మాస్టర్ తారాసింగ్ ఇండియా కార్యదర్శి 1946 వ సంవత్సరం మే 25 వ తేదీన వ్రాసివున్నారు. 1946 జూన్ 1 వ తేదీన ఇండియా కార్యదర్శి ఇందుకు సమాధానం పంపారు. ఆ సమాధానంలో ఇలా వివరించారు. "మీ లేఖాంతాన మీరు పేర్కొన్న సవిరంగా ఉన్న అంశాలను అతిజాగ్రత్తగా నేను పరిశీలించాను. ప్రకటనకు వ్యాఖ్యానాలను గాని, అనుబంధాలను గాని, మంత్రివర్గ రాయబారం చేయజాలదు."

ఆ నాడు ఇంతఖండితంగా చెప్పి ఉన్నప్పటికీ బ్రిటిషుప్రభుత్వం మే 16 వ తేదీకి అనుబంధంగానే గాక, అన్వయంగా కూడా ఉన్న ప్రకటన నొకదానిని డిసెంబరు 6 వ తేదీన చేసినది. దాదాపు ఆ సమయాలో అనంతరం బ్రిటిషుప్రభుత్వంవారి ప్రకటనలేశాయి. ఈ కాలంలో మొదటి ప్రకటన ఫలితంగా అనేక సంఘటనలు జరిగినవి. ఈ సమయంలో బ్రిటిషు ప్రభుత్వానికీ, భారతదేశంలోఉన్న వారి ప్రతినిధులకూ కాంగ్రెసువైఖరిని ఎప్పటికప్పుడు స్పష్టంగా వివరిస్తూనే వచ్చాం ఈ సంగతులన్నీ తెలుసుకొనే, పరిస్థితిని పూర్తిగా అవగాహన చేసుకొనే బ్రిటిషు ప్రభుత్వంవారు బ్రిటిషుమంత్రివర్గ రాయబార ప్రతిపాదనను సవరించి కొన్ని చర్యలు తీసుకున్నారు. ఇది కాంగ్రెసు పూర్తిగా అంగీకరి చినట్టి 1946 మే 16వ తేదీ ప్రకటనకు తగినదే ఉన్నది.

అర్థాన్వయ విషయములను ఫెడరల్ కోర్టుకు తీసుకువెళ్లవలసిన అవసరం ఏర్పడితే అలాచేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, ఫెడరల్ కోర్టు తీర్పుకు అన్ని పక్షాలవారూ బద్ధులై ఉండవలసి వస్తుందని కాంగ్రెసు తెలిపింది కూడా. కాంగ్రెసు మే 16 వ తేదీ ప్రకటనను అంగీకరించిందని వైస్రాయి 1946 జూన్ 28 వ తేదీన జిన్నాగారికి వ్రాశారు. 1946 ఆగస్టు 24 వ తేదీన వైస్రాయి తన బ్రాడ్‌కాస్ట్ ప్రసంగంలో లీగ్ సహకారానికి విజ్ఞప్తిచేస్తూ అన్యయం, అర్థం మొదలైనవాటికి సంబంధించిన విషయాలపై ఫెడరల్ కోర్టుతీర్పును కోరుటకు కాంగ్రెస్ అంగీకరింప సిద్ధంగా ఉన్నదని కూడా ప్రకటించెను.

ముస్లింలీగ్ సహకారాన్నూ, ఈ స్థితులుచేసి బ్రిటిషు మంత్రివర్గ రాయబారపథకాన్ని తిరస్కరిస్తూ తీర్మానం చేయడమేగాక, ప్రత్యక్ష ప్రతిఘటనను కొనసాగించడానికికూడా నిర్ణయించి తదాదిగా లీగ్ ప్రతినిధులు బ్రిటిషు మంత్రివర్గ పథకప్రధాన, ప్రాథమిక సూత్రం అయిన భారతసమితి నిర్మాణాన్నే కాదని భారతదేశ విభజనము కోరుతూవచ్చారు. 1946 డిసెంబరు 6 వ తేదీన బ్రిటిషుప్రభుత్వంవారు తమ ప్రకటనను వెల్లడించినతరువాతకూడా లీగ్ నాయకులు భారతదేశ విభజన కోర్కెను పునరుద్ఘాటనచేసి, భారతదేశంలో రెండు స్వతంత్ర ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలనికూడా కోరుతూ ఉన్నారు.

డిసెంబరు మాసాంతాన తమ ప్రతినిధులను లండన్ పంపవలసిందిగా బ్రిటిషు ప్రభుత్వంనుండి కాంగ్రెసుకు ఆహ్వానాలు వచ్చాయి. తిరిగి ఆ సందర్భంలోకూడా కాంగ్రెసువైఖరి విస్పష్టం చేయబడింది. బ్రిటిషుప్రభుత్వం హామీనిస్వీకరించి దాన్ని పురస్కరించుకొని కాంగ్రెసు ప్రతినిధి లండన్ వెళ్లడం జరిగింది.

1946 మే 16 వ తేదీ ప్రకటనకు తాత్పర్యాలు చెప్పడంగానీ, కొత్త అవబంధాలు చేర్చడంగానీ జరగనిదే పూర్వపు అనేకదఫాలు తిరిగి మన్నలండన్ సంప్రతింపులు పూర్వం హామీఇచ్చి ఉండికూడా బ్రిటిషు ప్రభుత్వ వారు ఇష్టమొచ్చిన ప్రకటన చేశారు. ఏ ప్రకటనను పునస్కరించుకొని ఇంత అభివృద్ధి జరిగిందో ఆ ప్రకటన హద్దులనే ఈ ప్రకటనలు మీరిపోయినవి.

వారికై వారు ఇచ్చిన హామీలకు భిన్నంగానూ తగినట్టుగా లేకుండానూ ఉన్న విధంగా బ్రిటిషు ప్రభుత్వం వారు ప్రవర్తించినందుకు కాంగ్రెసు కార్యవర్గం విచారించుచున్నది. ఈ ప్రవర్తన అనేకమంది భారతీయులకు అనుమానాలు కలగడానికి హేతువైనది. కొంత కాలంగా బ్రిటిషు ప్రభుత్వం భారతదేశంలోని వారి ప్రతినిధులు ఆమోదిస్తున్న ప్రజాధిక దేశక్లిష్ట స్థితిని మరింత క్లిష్టం చేయుటకే ఉపయోగపడునట్టిదిగా ఉంటున్నది. రాజ్యాంగ పరిషత్తు సభ్యులు ఎన్నికైనకొద్దీ వారితోలో కాలానికి వీరీవ్యాఖ్యానం ప్రకటించడం వల్ల ఒక నూతన పరిస్థితి ఏర్పడింది. ఈ స్థితి భవిష్యత్తుకు ప్రమాదకరమైనదికూడా. ఆ కారణంగానే కాంగ్రెసు కార్యవర్గం ఈ విషయాన్ని దీర్ఘంగానూ, జాగ్రత్తగానూ శ్రద్ధగానూ పరిశీలించింది.

భారతీ ప్రజానీక మండలి అన్ని వర్గాల వారి ఇచ్ఛిక సహకారంతో ఈ రాజ్యాంగ పరిషత్తుద్వారా స్వతంత్ర భారతదేశానికి రాజ్యాంగాన్ని తయారు చేయాలని కాంగ్రెసు ప్రయత్నిస్తున్నది, వాంఛిస్తున్నది. పరిషత్తు తొలి సమావేశానికి ముస్లింలీగ్ సభ్యులు హాజరు కాకుండా ఉండిపోయినందుకు కాంగ్రెసు కార్యవర్గం విచారించుచున్నది. భారతదేశములోని యితర వర్గాల ప్రతినిధులందరూ పరిషత్తు సమావేశానికి హాజరైనందుకు కాంగ్రెసు కార్యవర్గం ఆనందించుచున్నది. అందరికీ సంబంధించిన లక్ష్యము సాధించుటలో వివిధవర్గాలవారు మాట్లాడుచున్నట్టి సహకారభావానికి కార్యవర్గం సంతోషించుచున్నది. భారత పౌరనీకమంతటి ప్రాతినిధ్యపంథగా పరిషత్తును చేయడానికి కాంగ్రెసు ఇంకనుండకూడా ప్రయత్నించేనూనే ఉంటుంది. ఈ మహాత్తర కార్యసాధనలో ముస్లింలీగ్ వారుకూడా సహకరిస్తారని కాంగ్రెసు కార్యవర్గం ఆశిస్తున్నది. ఈ లక్ష్యాన్ని సాధించుటకుగాను, ప్రధాన విషయములచర్చను వాయిదా వేయవలసిందని పరిషత్తులోని కాంగ్రెసు సభ్యులను కాంగ్రెసు కార్యవర్గం ఆదేశించింది.

కార్యవిధానానికి సంబంధించిన ఒక సందేహాస్పదమైన విషయంపై తమవ్యాఖ్యానాన్ని తెలుపుతూ, అది చాలా ప్రధానవిషయం అని ప్రకటించి పరిషత్తు వీలైనంత త్వరలో ఈ విషయాన్ని ఫెడరల్ కోర్టుకు తీసుకువెళ్లవలసిన పని సూచిస్తూ డిసెంబరు 6 వ తేదీన ఒక ప్రకటన చేశారు. ఫెడరల్ కోర్టు తీర్పు అన్వయానికీ, వ్యాఖ్యానానికి విరుద్ధంగా ఉండే పక్షంలో ఆ తీర్పును తాము అంగీకరించమని బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధులు ప్రకటించారు. ఇంకలీగు ప్రతినిధులు కూడా ఫెడరల్ కోర్టు తీర్పుకు తాము బద్ధులై ఉండుమని ప్రకటించి, అమాత్యపథక ప్రాతిపదికకు

ఈదేశం మనది కాబోతోంది

మనబట్టా, మనతిండీ మనమే తయారు చేసుకొనే అవసరపెట్టిలో మన ఆరోగ్యం కూడా మన మందులతోనే బలపరుచుకొనవలయునట్టిది.

ప్రబల మూలికా సారము

జె.డబ్ల్యు.డి పోస్

స్వదేశీకా

విదేశపు మందులేమీ కలియనిది, పిన్నలకేగాక పెద్దలకు కూడాను. నికరాలన్నీ మందులోగలవు. మొదటి మోతాదుకే గుణము కనిపించి విదేశవస్తు వ్యామోహమును నివారింపగల దదియే.

సీసా 1 కి రు 1-8-0 నమూనా 1 ఔన్సు సీసా 0-5-0

అన్ని అంగళ్లలోనూ కొరకును. సోల్ ఏజెంట్లు:

వి. యస్. నారాయణ సన్సు,

హెడ్ ఆఫీసు, కాకినాడ.

వి. రాజగోపాలన్, బద్రికనిధి, డి.టి. మద్రాసు.

డిస్పోజల్సు

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) సదరన్ సర్కిలు

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు, ఎన్ప్లనేడ్, మదరాసు.

మదరాసు, క్రోమ్‌పేట, ఆర్. ఎఫ్. స్టోర్సు డిపోవద్ద

27—12—46 తేది ఉదయము 10 గంటలకు

వేలము అమ్మకము

ఉపయోగకరము లైన యితర అయిటములతోపాటు దిగువ తెలిపిన స్టోరులు పై వేలమున అమ్మబడును.

రోడ్డు ట్రాక్టర్లు	18
రేపియర్ క్రేన్ లిఫ్టు, కెపాసిటి 2 టన్నులు	1
ఆల్టర్‌నేటర్ టెస్టు సెట్ ట్రాలీ	4
ఎయిర్ క్రాఫ్టు లోడింగ్ మోటర్	1
అమల్ మార్కు జెట్ కాలిబ్రేటింగ్ మివన్	2
టోర్‌లక్సు రెఫ్లెక్టర్సు (ఇండస్ట్రియల్) 16" డయామీటరు	694

పూర్తివివరములు వేలమువారు లైన మదరాసులోని మెసర్సు చారి అండ్ కంపెనీ వారినుండి తెలిసికొనవచ్చును.



రాష్ట్రేతర ఆంధ్రమహాసభలు

ఖరగ్‌పూర్‌లో జనవరి 4, 5 తేదీలలో

ఖరగ్‌పూర్, డిసెంబరు 18: రాష్ట్రేతర ఆంధ్రమహాసభలు జనవరి 4-5 తేదీలలో ఇక్కడ జరుగుతుంది. చెన్నరాష్ట్ర ప్రభుత్వ సమాచారశాఖమంత్రి శ్రీ పేముల కూర్మయ్యగారు అధ్యక్షత వహిస్తారు. బరంపురం వాస్తవ్యులు శ్రీ సి. రామమూర్తిగారు ప్రారంభోపన్యాసం చేస్తారు.

ఈ సందర్భంలో వైజ్ఞానిక గ్రంథాలయ సమావేశాలు కూడా జరుగుతాయి. ఆంధ్ర పత్రికల ప్రదర్శన కూడా జరుగుతుందనీ మాస, వార, దినపత్రికలవారు రెండేసి ప్రతులు పంపవలసిందనీ అహ్వాన సంఘం వారు తెలుపుతున్నారు. (ఉ. వి.)

పాతపట్నం గ్రామోద్యోగులసభ

పాతపట్నం, డిసెంబరు 18: పాతపట్నం తాలూకా గ్రామోద్యోగస్తులసభ 15 వ తేదీన ఇక్కడ శ్రీ బండి జీవరత్నం నాయుడుగారి అధ్యక్షతను జరిగినది. తాలూకాలో వివిధ ప్రాంతములనుండి గ్రామోద్యోగస్తులు అనేకులు, సభకు హాజరైనారు. తాలూకా గ్రామోద్యోగస్తులసంఘం స్థాపించేందుకు తీర్మానించడమైనది. బండి జీవరత్నం నాయుడుగారిని అధ్యక్షుడుగా ప్రవాయ జ్ఞేశ్వర శాస్త్రిగారిని ప్రధాన కార్యదర్శిగా వాసుదేవపట్నాయకు, వరుసు ఎర్రన్నాయుడుగార్లను ఉపాధ్యక్షులుగా చిన్నాల కూర్మనాయుడుగారిని కోశాధికారిగా ఎన్నుకొన్నారు. గ్రామోద్యోగుల వేతనము హెచ్చు చేయవలసినదనీ, ప్రయాణభత్యములున్నూ డెయిలీ ఎలవెన్సున్నూ యివ్వవలసినదనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద వైద్యుల 23వ సమ్మేళనము

సుబ్రహ్మణ్యశాస్త్రిగారి విజ్ఞప్తి

గుంటూరు, డిసెంబరు 15: ఆంధ్రదేశ ఆయుర్వేదవైద్యులలో వచ్చిన భేదాభిప్రాయములవల్ల 'ఆంధ్ర ఆయుర్వేదవైద్య మండలి' యను పేరుతో రెండు సంఘములేర్పడి, ఒకటి శ్రీ ఆచంట లక్ష్మీపతిగారి యాజమాన్యమునను, రెండవది శ్రీ మాన్ దీవి రంగాచార్యులగారి యాజమాన్యమునను, పనిచేయుచుండుట అందరికి తెలిసియేయున్నది.

సదరు రెండు సంఘములకును, ఐకమత్యమును కలిగించుటకై జరిగిన కృషి ఫలితముగ, రెండు సంఘములవారును, పంచాయతీ నిర్ణయ ప్రకారము నడచుకొనుటకు వప్పుకొని, సర్వాధికారముల నిచ్చి యొక పంచాయతీ సంఘము నెన్నుకొనియుండిరి.

పంచాయతీ సంఘమువారు ఉభయవాదములను పూర్తిగా విని, 23 వ సమ్మేళనము వుయ్యూరులో జరుగుటకై, శ్రీ వుయ్యూరి కుమారరాజాగారి అధ్యక్షతను యేర్పడి యున్న అహ్వాన సంఘమునే అంగీకరించి, సదరు సమ్మేళనము వుయ్యూరులో డిసెంబరు 25, 26, 27 తేదీలలో జరుపుటకున్నూ, సమ్మేళనమునకు కచ్చు ప్రతినిధు లందరును శ్రీ వున్నవ లక్ష్మీనారాయణపంతులు గారి తాత్కాలిక అధ్యక్షతన క్రింద సమావేశమై సమ్మేళనమునకు, పర్మనెంటు అధ్యక్షులను ఆచటనే యెన్నుకొని సమ్మేళనము జరుపుటకును నిర్ణయించి యున్నారు.

సదరు పంచాయతీ నిర్ణయములను రెండు సంఘములవారు ఆమోదించి యున్నారు. పంచాయతీ నిర్ణయము ననుసరించి సమ్మేళనము జరుగువరకును, మండలి కార్యక్రమ మంతయు పంచాయతీ సంఘ కన్వీనరుగారే నిర్వర్తింపవలసి యుండును. అందుచే యికముందు సంఘ సభ్యత్వ రసుములు, విరాళములు వగైరాలను, యే సంఘమునకు చెల్లింప అవసరము లేదనియును, ఆయుర్వేద వైద్యులెల్లరు, సమ్మేళనమునకు వుయ్యూరు వచ్చి తమ సభ్యత్వ రసుములగు వగైరాలను అచటనే చెల్లించి సభకు జయప్రదముగా నడుపవలసిన దని విన్నవించుచున్నాను. అని ఆయుర్వేదాచార్య శ్రీ శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రిగారు వ్రాశారు.

23 వ ఆం. రా. ఆయుర్వేద మహాసభ

25, 26 తేదీలలో ఉయ్యూరులో జరుగును

1946 డిశంబరు 25, 26 తేదీల యందు 23 వ మహాసమ్మేళనము జరుగును. ఆంధ్రదేశమందలి ఆయుర్వేద వైద్యులలో భేదభావములు అంతరించి ఏకీకరణమునకు వచ్చిరి అందుచే ఆంధ్ర ఆయుర్వేద వైద్యులందరును ఈ సమ్మేళనమునకు వచ్చేసి దీనిని జయప్రదముగ జరిపించ గోరుచున్నాము. అధ్యక్షత ఎన్నిక సమ్మేళన ప్రారంభ రోజు జరుగును. లక్ష్మీపతిగారు పతాకోత్సవం చేస్తారు. కూర్మయ్యగారు సభ ప్రారంభోత్సవం చేస్తారు.

సరి మిర్జాతో గాంధిజీ సూచన

(1 వ పేజీ తరువాయి)

అసంతృప్తికరమైనవిగా నున్నవని నేను గ్రహించుచున్నాను. అయినప్పటికి ఈ లోపములను తొలగించి సుఖ్యనివయముల లోనికి మైసూరు, బరోడా, జయపూర్ మున్నగు సంస్థానముల సంస్కరణలతో సమమైనవిగా చేయుట సాధ్యమని భావించుచున్నాను. హైదరాబాదు సమస్యలు విలక్షణమైనవి. వీనిని హైదరాబాదు తన మార్గము ననుసరించి పరిష్కరించుకొనవలసియున్నది. గాజ్యాంగ సంస్కరణల విషయమై ఘనత వహించిన నిజాము కనబరుచుచున్న ఉదారవైఖరి నాకు చాలా సంతోషము కలిగించినది. మతసమస్యా పరిష్కారము యందున ఆయన చాలా న్యాయముగా ప్రవర్తింపగోరుచున్నాడు. ముఖ్యంగా ఈ విషయము నాకు చాలా సంతసము కలిగించినది. వారి వైఖరి యిట్టిదగుట కతన న్నిహిత భవిష్యత్తులో హైదరాబాదు రాజ్యాంగాభివృద్ధి యితర రంగములగు విద్యాపరిక్రమములు, ప్రజారోగ్యము మున్నగువానియందువలె శీఘ్రముగా జరుగునని సంతృప్తికరముగానుండునని నే నాశించుట కెత్తిని కారణములు కలవు. కనుక ప్రారంభం గావించుటకు ప్రపంచముకూడ కొంచెము ఆలస్యమైనదని, తరువాత నేమెంతవరకు జయముగాంచితిమో చూచునని ఆశించుచున్నాను.

వివిధ వర్గములవారిని పిలిపించి వారితో సంస్కరణల విషయమై చర్చించుట నా ఉద్దేశ్యమైయున్నది. తరువాత, వారి అంగీకరించేయెడల సమష్టిగ కొత్తదానిని సమావేశపరిచి చేయవలసిన మార్పులను నిర్ణయింప నుద్దేశించుచున్నాను. సంస్కరణలను పూర్తిగా రద్దుచేసి, తిరిగి మొదటి నుండి ప్రారంభించుటకంటె ఈ పద్ధతి నాకు యుక్తమైనదిగా కానుపించుచున్నది. సంస్కరణలను బుట్టదాఖలు చేసి మరల మునిపటినుండి ప్రారంభించినయెడల చాలా ఆలస్యమగును. సంస్కరణలు తయారు చేయుటకు ఒక ఉపసంఘమును నియమించెద మనుకొనుడు. ఈ ఉపసంఘము సాక్ష్యము సమకూర్చుటకు, నివేదిక సంపుటకు అధికపక్షము రెండేండ్లు పట్టును. మైసూరు, జయపూరు సంస్థానముల అనుభవమువల్ల ఈ విషయము నాకు తెలియవచ్చినది. నేనంతశాలము వేచియుండజాలను. ప్రజల దృక్పథమునుండి విచారించినను యింత ఆలస్యమగుట ఉచితము కాజాలదు. కనక సాధ్యమైనంత తక్కువ ఆలస్యముతో నేను ముందుకు వెళ్లదలచుచున్నాను. ఏ రాజ్యాంగవిధానమైనను సరే, ఏ యేర్పాటునైనను సరే నిర్దుష్టమైనదిగా, స్థిరమైనదిగా నుండజాలదు. ముందు సాగి వెళ్లుకొలది మనము మార్పులు చేసికొనవచ్చును. నిజంగా ముఖ్యమైనది ప్రారంభము గావించుటయే.

ప్రజాసత్తాక ప్రతికూలశక్తులు విజృంభించియున్న ఈ యుగములో ప్రజాసత్తాకమును ఆచరణలో నుంచ నేనెల్లప్పుడు ప్రయత్నించుచుండెదనని మీరు నమ్మవచ్చును. ప్రజల క్షేమలాభములను పెంపొందించుటకును, సంస్థానములో రాజ్యశాయత్త పరిపాలనమును స్థాపించుటకును నేను చేయగల దంతయు చేసెదను. నేనిచ్చు ఈహామీ మీకు సంతృప్తికలిగించునియు, ప్రస్తుత పరిస్థితులలో మనకందరికి సమానమగు లక్ష్యము పొందించుటకు నేను సాధ్యమైనంతయు చేసెదనని మీరు విశ్వసించెదరనియు ఆశించుచున్నాను.

మహాత్ముని రెండవ లేఖ

1946 సం॥ సెప్టెంబరు 20 తేదీ గాంధి మహాత్ముడు ఢిల్లీనుండి సర్ మిర్జాఇస్మాయేల్‌గారి కిట్లు వ్రాసిరి:

స్వామి రామానంద తీర్థగారితోను, శ్రీ శారదా సైద్యాగారితోను నేను మాటాడితిని. వీనిదినరకే చెప్పియుండినట్లు మీ రు సంస్థానములో ప్రవేశపెట్టదలచుచున్న సంస్కరణలు సంస్కరణలేకావు. వాని విషయమై నీర్ఘకాలము ఆలోచించిన కొలది అవి మీరొప్పుకొనదగినవి కావను భావము రూఢిజరుగుచున్నది. వానిని బలవంతముగా హైదరాబాదు ప్రజల నెత్తికిజుట్టి మీరు ప్రకటింపరాదు. సంస్థాన ప్రజాసభ హైదరాబాదు ప్రజల అభిప్రాయమును ప్రతిబింబింపజేయు సంస్థకాదని మీకు రూఢియైనయెడల అప్పుడు మట్లాడు యోగ్యత నాకు లేదు. మౌలానాసాహెబు, శ్రీమతి సరోజినీనాయుడు మీకు సహాయము చేయగోరుచున్నారు. నేనుగూడ వారితోపాటు నాడినని భావించుచున్నాను. ఇవన్ని పక్షికి కాకులగల హద్దులు మీకు తెలపజేయుచున్నవి. జాగ్రతగా నేను సత్యాగ్రహిని. సత్యాగ్రహి నే మరణించెదనని ఆశించుచున్నాను ఇదినాకు పరిమితులను కల్పించుచున్నది. నాకు బలము నొసంగుచున్నది గూడ నిదియే. బాబును ఋజువు చేయవలసియున్నది. నాహార్దులు మిత్రులందరికి నమస్కారములు. మీరు రద్దు చేయజాలని యెడలను వానిని బలవంతముగా అమలు చేయుని యెడలను వానిని ఆపియుంచి, వానికి సవరణలు చేయు సాధ్యమగునేమో చూడవలెను. వారికి ఋజువు మార్గము దర్శించు సంస్థ సంస్థాన ప్రజాసభయని చేరుగా చెప్ప నవసరములేదు కాని వారు నన్ను మరువవలెనని నే నెంత కోరుచున్నను నన్ను మరచుటను వారు నేర్వకూడనియుండరేరు. కాని మన ఉభయులను ఒనీడొరుల నెరింగి యుండుట చేతను, పరస్పరాభిమానము కలిగియుండుట చేతను నేను ఈ ఉత్తరము వ్రాయుచున్నాను. దాని కింత విలువ యొసగదగునో అంత విలువ యొసంగుడు,

ప్రకాశంగారి అస్వస్థత

(1 వ పేజీ తరువాయి)

రామయ్యగారు, పురుషోత్తమదాస్ టాండన్, గోవింద వల్లభ్, కిడ్లపట్ల గంగాధరరావుగారలు, తదితరమిత్రులు వచ్చి పరామర్శచేసి వెళ్లారు.

ప్రకాశంగారు ప్రస్తుతం పూర్తిగా విశ్రాంతి తీసుకుంటున్నారు. డిసెంబరు 24 వ తేదీన ఢిల్లీనుంచి మద్రాసుకు విమానంలో ప్రయాణమై వెళ్లుదామని మొదట అనుకున్నారు. ఐతే, ఈ అపాయం కారణంగా వారి మద్రాసుప్రయాణం వాయిదాపడే అవకాశం వున్నది.

ప్రకాశంగారు బసచేస్తున్నది ఫెరోజిషాకోర్టు, 21 వ నంబరు భవనంలో. నేను ఈ ప్రమాదం సంభవించింది ఈ భవనంలోనే.

ప్రధాని స్వస్థత

మద్రాసు, డిసెంబరు 23: ప్రకాశంగారికి అపాయం సంభవించిందనే వార్త తెలియగానే మంత్రి రాఘవమీనన్ గారు న్నట్రంకు టెలిఫోనులో మాట్లాడారు. ప్రకాశంగారు ఇపుడు కుదుటపడ్డారనీ ఇదివరలో అనుకున్నట్లు డిసెంబరు 24 వ తేదీన ఢిల్లీనుంచి మద్రాసుకు విమానంలో బయలుదేరుతున్నారనీ ప్రయివేటు సెక్రటరీ శ్రీనివాసరావుగారు టెలిఫోనుమీద బదులు చెప్పారు.

పరిష్కార ఎన్నికల్లో ఘనవాంధ పైచేయి

అజర్బైయిజాన్ ఆక్రమణవల్ల అభించిన ప్రజాభిమాన ఫలితంగా

టెహరాన్, డిసెంబరు 21: అజర్బైయిజాన్ ఆక్రమణలో పరిష్కార్ సేలు బ్రహ్మాండమైన విజయాన్ని సాధించడంతో, ఘురాంసుల్తానే, ఆయన ప్రజాస్వామికపక్షం, పరిష్కార్ ఎన్నికల్లో మంచి ప్రాబల్యస్థితి సాధించగలిగారు అజర్బైయిజాన్ స్వపరిపాలనా ప్రభుత్వం అంతమాయడం, ప్రభుత్వ సభ్యులు చాలామంది పరిష్కార్ సరిహద్దులు పట్టుకొని పారిపోవడం వీటితో యీ తీరకు ప్రధానిని తీవ్ర ప్రతిపక్షమైటుడేహకీయపక్షం అడుగుబట్టబోయింది. గత వేసవి కాలంలో పరిష్కార్ మంత్రివర్గంలో మూడు సంస్థానాలు టుడే పక్షానివే. ఇప్పుడో పరిస్థితి తల్లకిందులైంది టుడే పార్టీ జక్కిలు పార్టీలన్నీ ప్రజల కనుమరుగున జరుగాల్సి వచ్చింది. టుడే పార్టీకి చెందిన ప్రముఖ వార్తా పత్రికలన్నీ అణచివేయబడ్డాయి.

ఈ ఎన్నికల్లో అధికారికంగా పార్లమెంటరీ స్థానాలు గెలుపొందడానికి ఘనవాంధ అతిగా కష్టపడనవసరంలేదని ఆశిస్తున్నారు. తలవనితలంపు సంభవించిన యీ ప్రజాభిమానాన్ని స్వప్రయోజనానికి వినియోగించుకొని పార్టీన్ రాజకీయంలో ప్రాబల్యం సంపాదించుకోవాలంటే వెంటనే ఎన్నికలను ఘనవాంధ ప్రారంభించాలనిగూడా వీరు భావిస్తున్నారు. అధునిక చరిత్రలో ప్రథమ పర్యాయంగా, యితరుల ప్రమేయం పెమీ లేకుండా పరిష్కార తన ఎన్నికలను జరిపించుకోగల స్థితిలో ఉన్నదని ఒక పరిశీలకు డన్నాడు. ఎన్నికలు రేపటినుంచి (ఆదివారం) ప్రారంభమై, వోటింగు కొన్ని నెలల తరబడి పట్టవచ్చని ప్రధాని తక్కటించాడు.

ఈజిప్టు సూడాన్లమధ్య బ్రిటిష్ సైంధవ పాత్రవహిస్తే

ఈజిప్టు - సూడాన్‌లమధ్య శాశ్వతైక్యత కుదుగకుండా బ్రిటిష్ ప్రతిపాదనగా వ్యవహరిస్తే, సూడాన్ ముస్లిం సమష్టి రాజ్యసమితి భద్రతాసంఘం యెదుట పెట్టడానికి నేనేమాత్రమూ సంకోచించను" అని ఈజిప్టు ప్రధాని నోక్రాషీ పాషా అన్నాడు.

1936 ఆంగ్లో-ఈజిప్షియన్ సంధిసవరణ సమాలోచనను పునః ప్రారంభించుటకు ప్రస్తుతం వీలౌతుందో కాకో తెలుసుకోవడానికి కైయిరోలోని బ్రిటిషు రాయబారి శాంప్‌బెల్ రేపు నోక్రాషీని కలుసుకొంటాడని తెలుస్తోంది,

మిల్లుయజమానులకు టోకువ్యాపారస్థులకు మద్రాస్ ప్రభుత్వ నోటీసు

"సహకారసంస్థలే పనిచేయబోతున్నవి కాబట్టి ఇకమీద మీరు ధాన్యం కొనవసరంలేదు"

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

తెనాలి, డిసెంబరు 23: ఉత్పత్తి వినియోగదార్ల సహకార సంఘాలు సక్రమంగా పనిచేయడానికి వీలుగా మద్రాసు ప్రభుత్వం ఉత్తరపార్కాట్ జిల్లాలలోని మిల్లుయజమానులకు టోకు వ్యాపారస్థులకు ఈ కింది నోటీసును జారీచేసింది.

బియ్యాన్ని, బియ్యాన్ని సేకరించడానికి ఇకిపరలో మిమ్ములను హోల్‌సేల్ ఏజెంట్లుగా ఏర్పాటుచేయడమైనది. ఇకమీద ఏవి మైనా నోటీసు ఇవ్వవలసిన అగత్యం లేకుండానే ఈ ఏర్పాటును రద్దుచేయడమువుండదని మీకు ఇందుమూలంగా తెలియజేస్తున్నాము. ఐతే, మంచి రకం వడ్లుగాని బియ్యంగాని మీవద్ద వున్నట్లయితే ప్రభుత్వం కొంటూనేవుంటుంది. అలా సప్లయి ఆఫీసరు ఆమోదించి ఇప్పటికీ ఆమోదపరం చేయకుండామీవద్దనే మిగిల్చివున్న ధాన్యాన్ని ప్రభుత్వం రికి, జిమన్ చేయవచ్చు. ఈ నోటీసు మీకు అందినది మొదలు మీరు వడ్లుగాని, బియ్యంగాని ఉత్పత్తి వినియోగదార్ల సహకార సంఘాలు స్థాపితమయే ప్రాంతాలలో ఎక్కడా కొనకూడదు. ఆ సంస్థలనే ధాన్యం కొనుగోలుకు హోల్‌సేల్ ఏజెంట్లుగా నియమించడమువుంటుంది."

మిగతా జిల్లాలలో ఈ సహకార సంఘాల స్థాపన కార్యక్రమం జనవరి నెల 15 వ తేదీనాటికి పూర్తిఅవుతుందని తెలుస్తున్నది. సహకార కళాశాలలో ఈ సంఘాల కార్యకర్తలకు తర్ఫీదు ఇస్తారు. ఈ సహకార కళాశాలను డిసెంబరు 24 వ తేదీనుంచీ కాకినాడలో ప్రభుత్వం ప్రారంభించబోతున్నది. సివిల్ సప్లయి శాఖ డిప్యూటీ కమిషనర్ కపూర్ ఐ. సి. ఎస్. గారు ఇందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

తంజావూరు, తిరుచునాపల్లి, మధురై, దక్షిణార్కాటు జిల్లాలలో కూడా ఉత్పత్తివిని యోగదార్ల సహకార సంఘాలు స్థాపించబోతున్నట్లు కపూర్‌గారు తెలియజేస్తున్నారు;

ధాన్యంలోటు జిల్లాలకు ఉత్తర ఆంధ్ర జిల్లాలనుంచి దాదాపు 40 లక్షల టన్నులను, దక్షిణాది మిగులు జిల్లాలనుంచి 15 లక్షల టన్నులను ప్రభుత్వం 1947లో సప్లయి చేసిందట.

కపూర్‌గారు ఇక్కడ గత రెండు రోజులనుంచీ మకాం వేసివున్నారు. సహకార సంఘాల సెక్రటరీలను ఎన్నుకోడానికిగాను వచ్చారు. ఈ ఉదయం తాడేపల్లిగూడెం వెళ్లారు.

గతరాత్రి మిల్లుయజమానులను రైతులను కలిపి ఒకసభలో సహకారోద్యమ ప్రయోజనాలను గురించి ఉపన్యసించారు.

మధురలో తుపాకీ కాల్పులు

మధుర, డిసెంబరు 22: మధురలోని బట్టలమిల్లుల పనివాండ్లు రెండుమురాలుగా ఏర్పడి ఒకరిపైనొకరు రాళ్లు రువ్వుతూన్నారు. చుండుటబల్ల పోలీసులు తుపాకులు కాల్చారు. ఒకనికి తుపాకీగుండు దెబ్బ తగిలి గాయమయ్యాడని తెలియవస్తున్నది. రెండు కార్మిక సంఘములు కలవు. ఇవి పరస్పర స్పర్ధలతో ఉంటున్నవి.

ప్రాతఃకాలమున ఒక యిలు తగులబెట్టబడెను. కానిస్టేబుళ్లతో నే మంటలు ఆర్పివేయబడెను. ప్రక్కనున్న కిరాణా సంచులు కొంత లూటీ చేయబడెను.

రెండు కార్మికసంఘములలో ఒకటి కమ్యూనిస్టుల సంఘం. ఈ సంఘంలోని ఒక కార్మికుడు శీఘ్రదయం కత్తితో పొడవబడెను. ఇంకా ఇద్దరికి కత్తిగాయములయ్యెను. మిగిలిన వారిదగ్గర ఉన్న కత్తులను పోలీసులు తీసివేసిరి.

బియ్యం పంట 9% పెరుగును

సివిలు సప్లయిసు కమిషనరుగారు యిట్లు ప్రకటించుచున్నారు:—

నవంబరు 25 వరకి 89,97,000 యకరాలు వరి సాగులోనుంది. అంతకుముందు వత్సరం 90,55,000 అంటే 8/10% వంతెక్కువ ఇండియా మొత్తంపై వరిసాగు నేలలో: డి 13.3% వంతు. విశాఖపట్నంలో 80,000 యకరాలు పెరిగింది. నెల్లూరులో 46000, చిత్తూరులో 25000, చిత్తూరులో 40000, తంజావూరులో 41000 యకరాలు తగ్గింది.

కొన్నిజిల్లాలలో కోతలు ప్రారంభమయినవి అన్నిజిల్లాలలో పశ్చాత్తాన వానలు లేక, నవంబరులో యెక్కువ వరిసాగు యిత్యాదికారణాలవల్ల పంటల మామూలుకన్న తగ్గునని అంచనా వేయబడినది. రాష్ట్రమొత్తంపై మామూలుపంటలో 91% వంతే యీ యేడు పండునని అంచనా వేయబడెను. నిరుడు 85% 41,90,000 టన్నులు బియ్యం రాగలవు. ఇ నిటి కన్న 9% వంతెక్కువ.

మూలవ్యాధి పడియుడు

మూలవ్యాధితో అనేకమంది బాధపడుచున్నారు. వారివలె మీరుగూడ కాలగూపన చేయవద్దు. "పిల్‌బర్టు పైల్‌గాన్" అనేమందు చాల మంచిది. లోపలికి తీసుకోవలెను. శ్రేష్ఠమయిన బోషధమని అందరు కొనియాడినది. అవస్థగాని, యెక్కువఖర్చుగాని లేకుండ అది మీవ్యాధిని పోగొట్టును. ఏవయసులోనైనా యీటువంటి మూలవ్యాధి కైనా, ఎంత కఠినమైనదైనా, ఎంతకాలంనుంచి బాధపెడుచున్నదైనా మూలవ్యాధిని యీమందు వెంటనే పోగొట్టును. ఇపుడే అమోఘమైన యీమందును వాడి శాశ్వతంగా యీ భయంకరవ్యాధినుండి విముక్తులకండు. ఖరీదు రు. 10/- పోస్టేజి వేరు. ఇండియా అంతటను అమ్మబడును.

ఏజెంట్లు: అప్పా అండ్ కో., 286, చైనాబజారురోడ్, మదరాసు.

నిదానముగానున్న మైలోనువాడుడు

వేసవి శీతలముల బాధ అధికముగానున్న, నీరసముల నిస్సారతవలన నిద్ర రాకుండును. అటువంటి సమయములలోగూడా నిద్ర నిద్రాంగములకు బైమ్యంగనే చేరగలదు.

MILO

బలవర్ధకాహారమైన "మైలోను" వాడుడు. "నెస్లే" కంపెనివారిది

A NESTLE PRODUCT

లైట్ గనిలోనుండి మరియొక రత్నము

మీ నర్వా వారి

మహోజ్వల చారిత్రక చిత్రము

ఏక్-దిన్-కా-సుల్తాన్

మెహతాబ్, పన్తి, గులాం మహమ్మద్

నటించినది.

దర్శకత్వం, దైవకత్వం

సోరాబ్ మోడి

ఇపుడు

మద్రాసు

వెల్లింగ్టన్ లో

ప్రదర్శింపబడుచున్నది.

బుకింగుకు ఆంధ్ర, దత్తమండలములు, మద్రాసు సిటి మినహా తమిళనాడు కంతటికి

ఎలైట్ పిక్చర్సు

గాంధీనగర్, బెంగుళూరు సిటి.

విన్నపము

(o)

ఆర్షరసాయనశాల - ముక్త్యాల, (కృష్ణా) వారి బ్రాంచి వైద్యశాలలు, బెజవాడలో భావనారాయణ వీధియందు 17.12.46 తేదీ నుండి, తెరచినామని తెలియజేయుటకు సంతోషించుచున్నాము.

మా ఔషధములన్నియు కేటలాగు ధరలకు బ్రాంచి ఆఫీసులో కూడా లభింపగలవు.

మా వైద్యశాల ప్రధాన చికిత్సకులు వారమున కొకసారి వచ్చి - బెజవాడ బ్రాంచిలో రోగులను జూచి వైద్యసలహాలు నొసంగుచుందురు.

ఏ వారము వచ్చునదియు ఎప్పటికప్పుడు పత్రికలలో ప్రకటించుచుందుము.

మేనేజరు,

ఆర్షరసాయనశాల.

ఉచితము ఉచితము



ఆటోమటిక్

ఆరుగుళ్ల పిస్తోలు

లైసెన్సు అవసరం లేదు.

వాటకాల, సినీమాలకు, ఆపాయ సమయములో దొంగలను భయపెట్టటానికి మంచి వుపయోగకరము. ప్రేల్చినపుడు పొగ, మంటలు వచ్చును. నిజమైన రివాల్వరు వలె వుంటుంది. సైజు 7½" × 4" తూకము 15 ఔన్సులు ఖరీదు రు. 8/- ఒక డజన్ గుండ్లు (అలాంటివి) ఉచితము అదనపు ఒక డజన్ గుండ్లు రు 2/- స్పెషల్ కాపర్ ఆక్సిడైజ్డు నెం. 665 రు, రు 10/-అదనము రు 1/2/-లు. ప్రతిఆర్డరుతో రివాల్వరు నూనెబుడ్డి ఉచితము. నచ్చకపోతే ఖరీదు వాపసు. బాబులు ఇంగ్లీషులోనే వ్రాయాలి. 7(2-112)

IMPERIAL CHAMBER OF SCIENCE,
(A. P. M.) P B 61 (LAHORE)

* రుక్మా ఆయింట్ * (RUKMA OINT)

తామర, గజ్జి, దురద బగైరా సమస్త చర్మవ్యాధులపై గ్యారంటీగా పనిచేయును.

అడ్రసు:—రుక్మా డిపో, బంగోలు. (ఎం. ఎస్. ఎం రైల్వే)

సైబాబు రాష్ట్రీయులకు, సోల్ డిస్ట్రిబ్యూటర్సు కావలయును.

మూడు విధాల ప్రయోజన కారి!

అది నిరూపించటానికి కొలినాస్ కు ఎక్కువ కాలంపట్టదు.

చక్కగా శుభ్రపరుస్తుంది. మిక్కుటంగా లభించే నురుగు వల్ల మీదవుంచే 'ఎనామిల్' పోగొట్టకుండా మీ నవ్వుసహజ సౌందర్యాన్ని చూపుటకు సహాయపడుతుంది.

రుచికరంగా వుంటుంది. కొలినాస్ మీ నోటికి చురుకు కలిగిస్తుంది. మీ నోటిని శుభ్రపరచి వుత్సాహ వంతంగా చేస్తుంది.

వాడటానికి చౌక. అరంగుళం కొలినాస్ పేస్టు మీకు సంపూర్ణ ప్రయోజనం కలిగిస్తుంది.



కొలినాస్ వాడండి 80 దేశాల అభిమానాన్ని సంపాదించిన దంతధావన పేస్టు

K. 307

రక్తక్షీణతకు, బలహీనతకు, జబ్బుపడి తరువాత తరుకాబుటకు, అధికక్షమకు

ప్రిమాక్స్ పామోగ్లోబిన్



సుఖముగానుండి, అందము, మన్నికగల, చెప్పులకు, బూటులకు మీపూరిలోని "ఈగిల్" యేజంట్లను చూడుడు.

నెల్లూరు జిల్లాలో వరదలవల్ల నష్టం

చెన్నపురి, డిసెంబరు 20: నెల్లూరులో వరదల మూలంగా కలిగిన నష్టాలను గురించీ, జరిగినలం పొందిన సహాయం గురించీ నెల్లూరు జిల్లా కలెక్టరు ఒక రిపోర్టును డిసెంబరు 11 వ తేదీని మద్రాసు ప్రభుత్వానికి పంపారు. స్వర్ణముఖి, పెన్నానదులలో వరదనీరు క్రమంగా తీసివేయబడింది.

మిత్రులు వద్దల్లో చనిపోయిన వారు పదమూడు.

పట్టాభి మా మైకొనగలలో ఎనిమిది మంది కూలీలు వరదల్లో కొట్టుకుపోయారు. సైదాపురంలో 900 పశువులు, గూడూరు డివిజన్ లో సుమారు 1,100 ఇళ్లు, నెల్లూరు, కోవూరు తాలూకాలలో సుమారు 1,000 ఇళ్లు నష్టమైనాయి.

డెల్టా తాలూకాలైన నెల్లూరు, కోవూరులలో పంటలకు పెద్దనష్టం కలగలేదు. గూడూరు, సూళూరుపేట తాలూకాలలో, ముఖ్యంగా కోట, తల్లపాలెం, వల్లం ఫిర్కాలలో పంటలకు బాగానష్టం కలిగింది. చల్లకొలదగండి పడి వచ్చిన వరదల్ల కొత్తపాలెంలో సుమారు వెయ్యి ఎకరాలు నష్టమైంది. చాలా రోజులుగా నీరు నిలవ ఉంటున్నందున ఇల్ల ఇంకా 15,000 ఎకరాలలో ఈ పంట చాలా తక్కువగా ఫలిస్తుంది.

మెట్టపంటల్లో బోరుబాగా దెబ్బతిన్నవి. ఈ సంవత్సరం పెట్టుపెరలకు చాలానష్టం సంభవిస్తుంది.

జిల్లాలో రిజర్వుతుర్లు ఏవీ దెబ్బతిన లేదు.

ఆత్మకూరు సమీపంలోవున్న బొగ్గేరు ఆనకట్టకు, గూడూరు సమీపంలో స్వర్ణముఖినదిపై ఆనకట్టకు పెద్ద గండుపడ్డాయి. రాపూరు, గూడూరు, సూళూరుపేట, నెల్లూరు, ఆత్మకూరు, వెంకటగిరి తాలూకాలలో చిన్నచిన్న పంటచెఱువులకు కూడా పెద్దపెద్ద గండుపడ్డాయి.

మానబోలు, గూడూరు రోడ్డుపయిన చాలా గండుపడ్డాయి. నెల్లూరు - సైదాపురం - పొదలకూరు రోడ్డుకు, వెంకటగిరి - సూళూరుపేటరోడ్డుకు, గూడూరు - కోవూరురోడ్డుకుకూడా చాలాగండ్లుపడ్డాయి.

నిర్వాసితులైనవారు ఇళ్లు కట్టుకోడానికి ప్రభుత్వం పోరంబోకులలో చెట్లను, తాటాకులను దొరకేటట్లు ఉచితంగా ఇస్తున్నారు. ప్రభుత్వం వైద్య సహాయం కూడా ఇస్తున్నది.

నెల్లూరుపట్టణంలో కళాయిలలో నీరు డిసెంబరు 7 మొదలు 9 వరకూ రాలేదు. గూడూరులో ఇప్పటికూడా రావడంలేదు.

హరిజన దేవాలయ ప్రవేశదినం

చెన్నపురి, డిసెంబరు 21: డిసెంబరు 24 వ తేదీని హరిజన దేవాలయ ప్రవేశదినోత్సవం జరపాలని ఆంధ్ర హరిజన సేవక సంఘం, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాలు చేసిన నిర్ణయం పట్ల హర్షిస్తూ మద్రాసు ధర్మదాయశాఖ మంత్రి శ్రీ కె. కోటిరెడ్డిగారు ఒక ప్రకటన చేశారు.

దేవాలయాలలో హరిజనుల ప్రవేశానికి ప్రజలు అమితోత్సాహం చూపుతున్నారనీ, ప్రభుత్వం ప్రజల కోరికను నెరవేర్చడానికి ఈ సందర్భంలో ఒక శాసనం ప్రవేశపెట్టాలని యోచిస్తున్నదనీ శ్రీ కోటిరెడ్డిగారు అన్నారు.

బైసానిమాధవచెట్టి ధర్మనిధి

బైసాని మాధవచెట్టి ధర్మకుల వార్షిక సభ విద్యాశాఖామంత్రి అనివాళిలింగంగారి అధ్యక్షతను శనివారం సాయంకాలం జరిగినది. కార్యదర్శి చక్రపాణిరెడ్డిగారు స్వాగతోపన్యాసము నొసంగిరి. కె. వెంకటస్వామినాయుడుగారు యీధర్మనిధి నిర్మాణవిధానంగూర్చి తెలిపి మంత్రిగారు సన్యాసి చుట్టు బాలబాలికలకు నీతిబోధించుట అవసరమనియు, పాఠ్యగ్రంథాలలో నీతిబోధకునిని నిరాకరించాలనియు సూచించిరి. దేవాలయాల రాబడంతా మతసంస్థలు సక్రమంగా వినియోగిస్తే చిక్కులేదు అట్లాజరుగలేదు. కనుక అందు మిగిలిన ద్రవ్యం విద్యాలోధకు వినియోగింపదలచితి మనిరి.

టి. వి. నరసయ్యగారి మరణం

రిటైర్డు రాజీదారు సాయిబాబా భక్తుడు టి. వి. నరసయ్యగారు 56 వ ఏట గుండెజబ్బువల్ల మరణించారు. స్వ. వి.

ద్వితీయ ఆంధ్రవాణిజ్య పారిశ్రామిక మహాసభ

ఆంధ్ర వాణిజ్య సంఘంవారు 1947 జనవరి మాసాంతమున రెండవ వాణిజ్యపారిశ్రామిక మహాసభ మదరాసులో జరపవలసి ఏర్పాటులు చేయుచున్నారు.

కందిపప్పు

2733 బస్తాల కందిపప్పు మదరాసులో నిర్వయించుటకు విడుదల చేయబడింది. తోలు ధర బస్తాకు 44-4-2. చిల్లరధర ప 0 12 6 నిర్ణయించబడింది.

టెక్స్టైలు రాష్ట్రాలు విడులు

ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, డిసెంబరు 22: బట్టలు నూలు పంపకం గూర్చి ప్రస్తుత స్థితిని ప్రభుత్వవారు సమీక్షగా ఆలోచించి టెక్స్టైలు కంట్రోలు శాఖ విధులను యీ క్రింది విధులుగా పరిమితం చేస్తారు.

స్థానిక గ్రామ కమిటీల సహాయంతో బట్టలు నూలు పంపిణీ సరిగా జరగటానికి బట్టల పంపకం బాధ్యత కలెక్టరు కప్పజెప్పడం అవసరమైనంతవరకు టెక్స్టైలు అవసరం కంట్రోలు చర్యలు వ్యవహారం బట్టలనూలు కోటాల పంపకపు పనులు కలెక్టరులు చూచుకోవలెనని ఉత్తరువు చేయబడింది.

ఖాదీస్కీము నిర్వహణ రాష్ట్రీయ టెక్స్టైలు విధానానికి సంబంధించిన వ్యవహారాలు ఎరుకుపులు కట్టబాటు చేయటం, మిల్లులు కంట్రోలు, జిల్లాల కోటాలనష్టయిన్నవని రాష్ట్రీ టెక్స్టైలు కమీషనరు చూచవలసి యుండును. జిల్లాలలో నియమితమైన ఇన్ స్పెక్టింగ్ అసిస్టెంటు టెక్స్టైలు కమీషనర్లు ఛార్జీ పుచ్చుకోగానే పైవిధంగా అమలులోకి రాగలవు

కాంగ్రెస్ అభ్యర్థులతో కాంగ్రెస్ వారి పోటి

ఆం. రా. కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం వారు ఈ నెల 4,5 తేదీలలో చెన్నపట్నంలో సమావేశమై చేసిన తీర్మానాలు ఈ పత్రికలో 5, 6 తేదీలలో ప్రచురితమైనాయి. మరొక తీర్మానం ఇప్పుడు ప్రచురితమౌతున్నది.

క్రిందటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను యెదిరించిన యీ దిగువ ప్రభ్యర్థులను వొక్కటరము వరకు సాధారణ కాంగ్రెసు పక్షస్థులకు అనర్హులుగాను, మూడు సంవత్సరముల వరకు బాధ్యతగల యే కాంగ్రెసు పదవులకు పోటీపడ కనర్హులుగను నిర్ణయించడమైనది. శ్రీ గండవరపు హనుమారెడ్డి, శ్రీ కరిమిశారాయణస్వామయ్యరు, శ్రీ వై. విభాస్కరరావు పట్నాయక్, కందర్వ రామేశం.

ఆంధ్రరాష్ట్ర హిందీ మహాసభలు

బెజవాడ, డిసెంబరు16: ఆంధ్రరాష్ట్ర హిందీ మహాసభ 17-వ వార్షికోత్సవము యీ నెల 28, 29 తేదీలలో బెజవాడలో జరుపుటకు నిశ్చయమైనది. శ్రీ ఎన్. జి. రంగాగారు అధ్యక్షత వహించుటకు దయతో అంగీకరించినారు. హిందీ ప్రేమీ మండలివారు శ్రీ ఆచార్య వినోబా భావేగారిని మహాసభా ప్రారంభోత్సవము చేయవలసినదిగా కోరియున్నారు. తాత్కాలికముగా అభ్యర్థనసంఘము ఏర్పాటు చేయబడినది. ఈ మహాసభితోపాటు, ఆ తేదీలలోనే ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘ సర్వసభ్య సమావేశమున్నూ, హిందీ ప్రచారకుల సమ్మేళనమున్నూ జరగును. ప్రతినిధులకు భోజనవసతి చల్లపల్లి రాజాగారు ఏర్పాటుచేశారు. అని శౌర్యదర్శి తన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు వ్రాస్తున్నారు.

బంగారునగల వర్తకుల సంఘ వార్షికోత్సవం

బెజవాడ బంగారు నగలవర్తకుల సంఘ త్రిపీయ వార్షికోత్సవం శ్రీ జాదెల్ల సత్యనారాయణ శెట్టి గారి అధ్యక్షతక్రింద జరిగింది. ఓటమూడి ఉపేంద్ర సుప్రగారు సభా ప్రారంభం చేశారు.

పెనుగొండ సూర్యనారాయణగారు మరికొన్ని యితర ప్రముఖులు వ్యాపారపాఠక బాధలను గూర్చి వుపన్యసించారు.

మదనపల్లిలో బెల్లం కాటకం

మదనపల్లి, డిశంబరు 17: ఇక్కడ అధికారిత్వాలు బెల్లంధరలను కంట్రోలు చేసినట్లు ప్రకటించగానే యీప్రాంతంలోనూ ఇక్కడా బెల్లం మందుకైనా దొరకడం లేదు. పరిస్థితి పరిశీలించి రేషన్ డిపోలద్వారా అమ్మించవలెనని ప్రజలు కోరుచున్నారు. చక్కెర రేషను ఏమాత్రమూ చాలదు. అగ్గిపెట్టెలుకడుపు యథాప్రకారంగా వుంది. (స్వ.వి.)

ప్రకటన

జాగ్రత!

మహమ్మదు యిస్మాయిల్ అనే అతను ఎంతమాత్రము నా యేజంటు కాదు. 'అతనికి అడ్వాన్సులు యిచ్చి మోసపోకూడదు.

పప్పు వీరన్న అండ్ బ్రదర్సు, సింహం మార్కు కాటాల వ్యాపారము, ధవళేశ్వరము, తూర్పు గోదావరి జిల్లా.

GOVERNMENT OF INDIA

DISPOSALS

(SECTION MS OF 3rd CATALOGUE)

Following types of stores are available for sale:

Stationery Stores: Paper and Paper Products.

Drugs and Chemicals: Drugs; Biological Reagents; etc.

Dressing and Bandages.

Surgical and Dental Instruments: Anaesthetic Equipment; Ear, Nose and Throat Equipment; Orthopaedic Equipment; Ligatures; Nursing Appliances; Dispensary Appliances; Anti-malarial Equipment; Opthalmic Equipment; Gynaecological Equipment; Veterinary Instruments and Appliances; Other instruments including Hypodermic Syringes, Suture Needles, etc.

Other Medical and Veterinary Stores.

Amenity Stores.

Other Miscellaneous Stores: Glass Sheet and Holloware excluding bottles; Certain types of Rubber and Rubberised Goods.

Full details giving description and condition of stores, quantity, location, etc. and the method of tendering are contained in Section MS of the Third Catalogue which is available at Rs. 1 on or about 16th December, 1946, from the addresses given below:

A. Regional Commissioner (Disposals) at
BOMBAY - Mercantile Chambers, Graham Road, Ballard Estate.
CALCUTTA - 6, Esplanade East.
LAHORE - G. P. O. Square, The Mall.
CAWNPORE-15/159, Civil Lines.

B. Dy. Regional Commissioner (Disposals) at
KARACHI - Variawa Building, McLeod Road.
MADRAS - United India Life Building, Esplanade.

C. All important Chambers of Commerce and Trade Associations.

Mail orders for the catalogue must be accompanied by Money Order or Indian Postal Order.

NOTE: Watch for further announcement regarding Section MS of Fourth Catalogue which will contain a further list of stores available for disposal.

AC 167

ISSUED BY THE DIRECTORATE GENERAL OF DISPOSALS. DEPARTMENT OF INDUSTRIES & SUPPLIES, NEW DELHI.

మీ టైపురైటర్లు, డూప్లికేటర్లు

నిర్దుష్టంగా మరమ్మతు చెయ్యటానికీ, క్లీనింగు కంట్రాక్టు స్వీకరించుటకూ మా వద్దకు దయచెయ్యండి

మచిలీపట్నం టైపురైటర్ వార్కు,

రామానాయుడుపేట, మచిలీపట్నం (కృష్ణాజిల్లా)

టైపురైటర్లు, విడిభాగములు, అన్నిరకముల స్టేషనరీ వస్తువుల డీలర్లు:

ఒకమారు పరీక్షించిన మీకే తెలియగలదు.

గీయడం నేర్చుకొనండి



ప్రతి మోటారిస్టు తెలిసికొనవలసిన విషయం కొంత మీకు తెలియును!

1. ఒక పెన్సలు, కాగితం తీసుకొని అండాకృతిగా గీయండి.
2. తరువాత మధ్యలో ఒకవైపు చిన్నది అండాకృతిగా గీయండి.
3. మీ టైరు ట్రెడ్ డిజైను యిపుడు గీయండి. మీ యిష్టంవచ్చిన యే రకమైనా సరే

శతవిధాల మీరు అటుయిటు టైరు అడ్డంగా డైమండ్సు మోస్తరు గీస్తారు. ఇపుడు మీరు గుడ్‌యియర్ టైర్లమీద కనబడే ట్రెడ్ మాదిరిగానే గీశారు. ఎందువల్ల? అన్నివైపుల జారిపోకుండుటకు గాను గుడ్‌యియర్ ఆల్‌వెదర్ ట్రెడ్, మీద 'డైమండ్' మోస్తరు బ్లాకులు శాస్త్రీయంగా డిజైనుచేయబడినవి. గ్రేటింగులు, మాన్‌హోల్ కవర్సు, పుట్ ప్లేటుల వంకచూడండి. అపాయమునకు యెదురుయెదురుంటికో భద్రతకు 'డైమండ్సు' అటువంటివి. అందువల్లనే పేరొందిన గుడ్‌యియర్ ట్రెడ్ నలభై యేండ్లనుండి మారకుండ వున్నది. ఇంకోసంగతి. గుడ్‌యియర్ ట్రెడ్‌మీద 'డైమండ్' బ్లాకులు సమ యెదటనూ వున్నట్లు కనుబడునే కాని వాస్తవముగా అట్లుకాదు. కారణం నిశ్శబ్దంగాపోవటం. సమమైనంగా వున్న బ్లాకులు వదునగా దోలు శబ్దం మాదిరి చప్పుడు కలిగించును. సమయెదంగా లేని బ్లాకులు చప్పుడుకలిగిందవు. ఏ విధంగానంటే సోల్జరులు బ్రిడ్జిమీద పోతున్నట్లు. వారు బ్రిడ్జిమీదనడుస్తున్నప్పుడుశబ్దంవుండదు.

ఇదంతా సైంటిఫిక్ యింజనీరింగు ఫలితము.

GOODYEAR

WORLD'S FIRST CHOICE FOR 31 STRAIGHT YEARS

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty St., G. T., Madras.